



చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలి

- మంత్రి లోకేష్ ఆకాంక్ష


3

## యోగా కోసం ప్రత్యేక ప్రచార పరిషత్

- విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలో ప్రచార కేంద్రాలు

5

# 15 నెలల్లో 4,71,574 ఉద్యోగాలు



- ఇప్పటికి 10 ఎస్ఐపీబీలు నిర్వహించాం
- రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించాం
- లాజిస్టిక్స్ రంగమే రాష్ట్రానికి చోదకశక్తి
- జాతీయ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత
- వచ్చే ఏడాదికి కొత్త పోర్టులు, ఎయిర్ పోర్టులు
- మౌలిక సదుపాయాల కల్పనకు బ్లూ ప్రింట్
- పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచాం..
- ఇకపై విశాఖపట్నం నాలెడ్జ్ సిటీ
- ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించి విస్తరిస్తున్నాం
- పెట్టుబడులు, ఉద్యోగాలు, లాజిస్టిక్స్‌పై సీఎం చంద్రబాబు
- ఏపీ అసెంబ్లీలో సీఎం సుదీర్ఘ సమాధానం

2



సీఐఐ భాగస్వామ్య సదస్సు..

## విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు

- సంస్థలతో అవగాహనా ఒప్పందాలపై ప్రత్యేక దృష్టి
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- విశాఖలో సదస్సు నిర్వహణపై మంత్రివర్గ ఉపసంఘం విస్తృత సమీక్ష
- భాగస్వామ్య సదస్సు-2025 అధికారిక వెబ్ సైట్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

3

## ప్రభుత్వ విజయాలపై బురదజల్లుతారా?

- హామీలన్నీ అమలు చేస్తున్నాం
- వైసీపీ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు విమర్శలు
- మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం

5

## అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ

- ❑ 2025-26 విద్యాసంవత్సరం నుంచే అడ్మిషన్లు
- ❑ 20 శాతం సీట్లు స్థానికులకే
- ❑ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేష్
- ❑ ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
- ❑ పరిశోధనల ప్రోత్సాహానికి ప్రైవేటు వర్సిటీల సవరణ బిల్లు
- ❑ నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహణకు సభ ఆమోదం

4



## ఎస్‌కేడీ వర్సిటీ అక్రమాలపై విచారణ కమిటీ

- 100రోజుల్లో నివేదిక రప్పించి బాధ్యులపై చర్యలు
- రాజకీయాలకతీతంగా వీసీల నియామకం
- వర్సిటీల్లో సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధం
- యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక
- అసెంబ్లీలో మంత్రి లోకేష్

4

## పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు

- ◆ ఇప్పటికే రెండు కాలేజీల్లో పనులు ప్రారంభం
- ◆ కోనసీమలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ఏర్పాటుపై చర్చిస్తాం
- ◆ అడ్మిషన్లు పెంచేందుకు వచ్చేఏడాది నుంచి కొత్త కోర్సులు
- ◆ శాసనసభలో మంత్రి లోకేష్

3

# 15 నెలల్లో 4,71,574 ఉద్యోగాలు

- ఇప్పటికి 10 ఎస్ఐపీబీలు నిర్వహించాం
- రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించాం
- లాజిస్టిక్స్ రంగమే రాష్ట్రానికి చోదకశక్తి
- జాతీయ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత
- వచ్చే ఏడాదికి కొత్త పోర్టులు, ఎయిర్ పోర్టులు
- మౌలిక సదుపాయాల కల్పనకు బ్లూ ప్రింట్
- పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచాం..
- ఇకపై విశాఖపట్నం నాలెడ్జ్ సిటీ
- ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించి విస్తరిస్తున్నాం
- పెట్టుబడులు, ఉద్యోగాలు, లాజిస్టిక్స్‌పై సీఎం చంద్రబాబు
- ఏపీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి సుదీర్ఘ సమాధానం



అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల కాలంలో 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో కలిపి మొత్తంగా ఈ ఉద్యోగాలు కల్పించామని... 20 లక్షల ఉద్యోగాల కల్పన సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కల్పించిన ఉద్యోగాల వివరాలతోపాటు... మౌలిక వసతుల కల్పన... లాజిస్టిక్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలను సీఎం వివరించారు. "మెగా డీఎస్సీ ద్వారా 15941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో మొత్తంగా కలిపి 9093, పోలీస్ శాఖలో 6100 మందికి ఉద్యోగాలు కల్పించాం. స్కిల్ డెవలప్మెంట్ - జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి ఉద్యోగాలు వచ్చాయి. వర్క్ ఫ్రం హెూంద్వారా 5500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ప్రయివేట్ రంగంలో మొత్తంగా 3,48,891 మందికి ఉద్యోగాలను ప్రైవేట్ సెక్టారులో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటీ, ఎంఎంస్ఎంఈలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో కల్పించాం. తాము కల్పించిన ఉద్యోగాల వివరాలను పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతాం. ఎవరు ఎక్కడ ఎప్పుడు ఉద్యోగం పొందారు, ఏ జాబ్ చేస్తున్నారు? అనే సమస్త వివరాలను పోర్టల్ ద్వారా వెల్లడిస్తాం. గత పాలకులు ఐదేళ్లకాలంలో కేవలం 13 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే 10 రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాలు జరిగాయి. తద్వారా రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 6.29 లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయి. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే గత ప్రభుత్వం సాధించిన దానికంటే మూడురెట్లు ఎక్కువ పెట్టుబడులు సాధించాం. 125 ప్రాజెక్టుల్లో రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ, భారత్ పెట్రోలియం, ఎల్జీ, ఐబీఎం, టీసీఎస్, గూగుల్, ఎన్టీపీసీ, రిలయన్స్‌లాంటి ప్రతిష్టాత్మ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## లాజిస్టిక్స్ అభివృద్ధి కోసం బ్లూ ప్రింట్

"లాజిస్టిక్స్ రంగం గురించి గతంలో ఎప్పుడూ ఈ స్థాయిలో మాట్లాడలేదు. భవిష్యత్తులో లాజిస్టిక్స్ కల్పనతో ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణాలాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలి. భారత్ దేశంలో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉంది. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతం. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ ప్రయోజనం చేకూరుస్తుంది. వస్తు రవాణాకు తూర్పు కోస్తాతీరంలోవున్న ఏపీ ఓ కీలక ప్రాంతం. లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారింది. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరులాంటివి రవాణా చేసేందుకు ఆస్కారముంది. మల్టీమోడల్ ట్రాన్స్ పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువవుతుంది. ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్దఎత్తున వస్తున్నాయి. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పని చేస్తాం" అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## గుంతలు పూడ్చాం...
## జాతీయ రహదారులు అభివృద్ధి చేశాం

"గత ప్రభుత్వ హయాంలో గుంతలుపడిన రోడ్లకు అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాం. పోర్టులను అనుసంధానించేలా రహదారులను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించేందుకు చేపట్టిన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ దేశానికే మణిహారంగా నిలిచింది. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 14,966 కిలోమీటర్ల రహదారులను రూ.4500 కోట్లతో త్వరలోనే చేపడతాం. జాతీయ రహదారులు రూ.1.50 లక్షల కోట్ల ప్రాజెక్టులు రాష్ట్రంలో జరుగుతున్నాయి. జాతీయ రహదారుల విషయంలో దేశంలో రెండోస్థానంలో ఏపీ ఉంది. రాష్ట్రంలో ప్రతీ 1000 చదరపు కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ తహదారులు ఉన్నాయి. ప్రతీ లక్షమందికి 17 కిలోమీటర్ల జాతీయ రహదారులు రాష్ట్రంలో ఉన్నాయి. హైస్పీడ్ రోడ్ కారిడార్ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధిని మరోస్థాయికి తీసుకెళ్తాయి. హైదరాబాద్- అమరావతి- చెన్నై-బెంగుళూరు నగరాలను కలుపుతూ ఎలివేటెడ్ హైస్పీడ్ కారిడార్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టు రానుంది. విశాఖ రైల్వే జోన్ ప్రాజెక్టును కూడా కూటమి ప్రభుత్వం వచ్చాకే భూమి ఇచ్చి ప్రారంభింపచేశాం. దీనికి ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నా. గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించి ఇబ్బందులు తెచ్చింది. నేషనల్ హైవేలు, రైల్వే స్టేషన్ల ప్రాజెక్టులపై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా శ్రద్ధ పెట్టాలి. అవి మనవి కావని అశ్రద్ధ చేయొద్దు. వీటివల్ల స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి. రూ.2.5 లక్షల కోట్లమేర లాజిస్టిక్స్‌పై ఖర్చు పెట్టేందుకు అవకాశం ఏర్పడుతుంది" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## వచ్చే ఏడాదికి కొత్త పోర్టులు,
## ఎయిర్ పోర్టులు సిద్ధం

"1053 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో ఒక మేజర్ పోర్టు ప్రస్తుతం ఉంది. 5 ఆపరేషనల్ నాన్ మేజర్ పోర్టులు రాష్ట్రంలో ఉన్నాయి. 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. ప్రస్తుతం 182 మిలియన్ టన్నుల కార్గోను మన పోర్టులు హ్యాండిల్ చేస్తున్నాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చే 4 పోర్టులు మరో 100 మిలియన్ టన్నుల కార్గోను రవాణా చేసేందుకు ఆస్కారముంది. దుగరాజపట్నం వద్ద షిప్ బిల్డింగ్ సెంటర్ రాబోతోంది. మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులు వచ్చే ఏడాదినాటికి అందుబాటులోకి వస్తాయి. అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా పెద్దఎత్తున కార్గో రవాణాకు ఆస్కారం ఉంది. కాకినాడ, ఏలూరు కాల్వలను అనుసంధానిస్తే అంతర్గత జలరవాణా మార్గాలు అందుబాటులోకి వస్తాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 6 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులున్నాయి. గత ప్రభుత్వం భోగాపురం ఎయిర్ పోర్టును పక్కన పెట్టేసి ప్రాజెక్టును వదిలేసింది. 2026 ఆగస్టునాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ఆపరేషనల్ ఎయిర్‌పోర్టుగా మారుతుంది. అక్కడే మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్ కేంద్రం కూడా వస్తుంది. తద్వారా ఉత్తరాంధ్రకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఎయిర్ పోర్టు నెట్వర్క్‌ను విస్తరించటం ద్వారా లాజిస్టిక్స్ కనెక్టివిటీని పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అమరావతి ఎయిర్ పోర్టు నిర్మిస్తాం. అలాగే రాష్ట్రంలో కుప్పం, దగదర్తి, ఒంగోలు, తుని, శ్రీకాకుళంలోనూ ఎయిర్‌పోర్టులు రానున్నాయి. రాష్ట్రంలో సరకు నిల్వల కోసం గోదాములు, కోల్డ్ స్టోరేజీలు, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై బ్లూప్రింట్ తయారు చేస్తున్నాం. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్, వేర్ హౌసింగ్ ఇలా వేర్వేరు మౌలిక సదుపాయాలను కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తాం. లాజిస్టిక్స్ అంశంలో ప్రతిష్టాత్మక మెర్స్ అండ్ మార్క్స్ సంస్థ ఏపీకి సహకారం అందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం 3 లక్షలమంది ఎలాంటి శిక్షణ లేకుండానే లాజిస్టిక్స్ రంగంలో పనిచేస్తున్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం. అలాగే లాజిస్టిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను కేటాయించేందుకు కూడా కేంద్రం అంగీకరించింది. ఏవియేషన్ రంగంలోనూ ఒక యూనివర్సిటీని విశాఖలో ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఏరో స్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, ఎనర్జీ, అగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ లైఫ్ సైన్సెస్ తదితర రంగాలపై దృష్టి కేంద్రీకరించాం" అని చంద్రబాబు వెల్లడించారు.

## ఉద్యోగాలిస్తుంటే అడ్డుకుంటున్నారు

"ఆటోమొబైల్ రంగంలో కియాలాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీలో కార్లు ఉత్పత్తి చేస్తోంది. 2014 -19 మధ్య కియా కార్లను ఉత్పత్తి చేయటంతోపాటు ఓ మోడల్ టౌన్‌షిప్‌ను కూడా అభివృద్ధి చేసింది. ఇసుజు, హీరోమోటార్స్‌లాంటి సంస్థలు టీడీపీ హయాంలోనే ఏపీకి వచ్చాయి. గత పాలకులు కియా మోటార్స్ అనుబంధ పరిశ్రమలు ఏపీకి వస్తే... వాటిని వేధించి పెట్టుబడులు పెట్టకుండా ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారు. జాకీ సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారు. 2019-24 మధ్య పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వాతావరణం లేకుండా పోయింది. పీపీఏలు రద్దు చేశారు. గత ప్రభుత్వ వైఖరితో దేశ ప్రతిష్ట దెబ్బతింది. ఇదే విషయాన్ని నాడు కేంద్ర ప్రభుత్వం కూడా చెప్పింది. పీపీఏల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్రం చెప్పినా... నాటి పాలకులు వినలేదు. విద్యుత్ వినియోగించుకోకపోయినా ఆ కంపెనీలకు ఉత్తి పుణ్యాన చెల్లించాల్సి వచ్చింది. ప్రజాధనం దుర్వినియోగమైంది. సింగపూర్ వాళ్లనూ ఇబ్బంది పెట్టారు. ఏపీ బ్రాండ్ దెబ్బతింది. ఏపీపై నమ్మకం పోయేలా గత పాలకులు వ్యవహరించారు. ఇక యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నా.. అదేవిధంగా అడ్డుకునే ప్రయత్నం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలిస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చాం. మెగా డీఎస్సీని ఆపడానికి 150 పిటీషన్లను వేసి అడ్డంకులు సృష్టించారు. మొత్తం పారదర్శకంగా నియామకాలు జరిగాయి. ఇప్పటికి 14సార్లు డీఎస్సీ నిర్వహించాం. ప్రతీ మూడు నెలలకు ఓసారి ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాల ద్వారా ఉద్యోగాలు యువత పొందుతున్నారు. ఇప్పటి వరకూ 1304 జాబ్ మేళాలు జరిగాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీల్లో చదువుకున్న వారికి 94 శాతంమందికి ప్లేస్మెంట్లు దక్కాయి. రాష్ట్రంలో 3.5 కోట్లమందికి నైపుణ్యాలపై అధ్యయనం చేస్తున్నాం. స్కిల్ డెవల్మెంట్ కార్పోరేషన్ ద్వారా జాబ్‌మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు దీనిపై శ్రద్ధ పెట్టాలి. నాలెడ్జి ఎకానమీ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని సీఎం చంద్రబాబు ఉద్బోధించారు.

## పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచాం

"ఇప్పుడు మళ్లీ ఏపీపై విశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నాం. పెట్టుబడులు పెట్టాక అదిరాష్ట్ర ప్రాజెక్టుగా భావించి త్వరితగతిన అనుమతులిచ్చి వేగంగా ఉత్పత్తి ప్రారంభించేలా చేస్తున్నాం. వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర లక్ష్యంగా విజన్ రూపొందించాం. 2.4 ట్రిలియన్ ఎకానమీ, 450 బిలియన్ ఎగుమతులు, తలసరి ఆదాయంలాంటి లక్ష్యాలను పెట్టుకున్నాం. అలాగే వందశాతం అక్షరాస్యత,

- (మిగతా వివరాలు 3లో)

# పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు

- ఇప్పటికే రెండు కాలేజీల్లో పనులు ప్రారంభం
- కోనసీమలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ఏర్పాటుపై చర్చిస్తాం
- అడ్మిషన్లు పెంచేందుకు వచ్చేఏడాది నుంచి కొత్త కోర్సులు
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో భవనాలు లేని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించే ప్రతిపాదనలపై అసెంబ్లీ సమావేశాల ఏడోరోజు శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్ యాదవ్, అయితాబత్తుల ఆనందరావు, మద్దిపాటి వెంకటరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు సొంత భవనాలు లేవు, 2 పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించి కూటమి ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన వాటిలో అయిదింటికి (చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు), భూములు కేటాయించాం, మరో మూడింటికి (మచిలీపట్నం, కెఆర్ పురం, అనపర్తి)లకు భూములు కేటాయించాల్సి ఉంది. కేంద్రప్రభుత్వంతో చర్చించి రాష్ట్రప్రభుత్వం, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తిచేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. బి.మఠం నవోదయ స్కూలును తాత్కాలిక భవనాల్లో ప్రారంభించే విషయమై కేంద్ర మంత్రితో మాట్లాడతాం. కోనసీమ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో వెనుకబడి ఉంది. అందుకే అక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేశాం, త్వరలోనే పూర్తిచేస్తాం. కోనసీమలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసే అంశంపై చర్చిస్తాం. పాలిటెక్నిక్‌ల్లో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయి. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదు. కోర్సులను రీడిజైన్ చేయాల్సి ఉంది. మార్కెట్ లింక్, ఓరియంటెడ్ కోర్సులను



తీసుకురావాల్సి ఉంది. వచ్చే అకడమిక్ ఇయర్‌లో లేటెస్ట్ కోర్సులను తీసుకువచ్చి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ చెప్పారు.

పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాలలో 540మంది కెపాసిటీ ఉండగా, 120 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు.. ఇక్కడ నూరుశాతం టీచింగ్ స్టాఫ్ ఉన్నారు.. సొంత భవనం ఏర్పాటుచేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా బ్రహ్మంగారిమఠం మండలంలో నవోదయ స్కూలు మంజూరైంది. అక్కడ ఖాళీగా ఉన్న భవనంలో ఈ సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభిస్తే విద్యార్థులు చదువుకోవడానికి అవకాశమేర్పడుతుందని అన్నారు.

అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ... డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అయిదు అసెంబ్లీ నియోజకవర్గాలు కోనసీమ దీవిలోఉన్నాయి. ఇందులో 3 అసెంబ్లీలు పక్కపక్కనే ఎస్సీ నియోజకవర్గాలు. ఇక్కడ ప్రభుత్వ పాలిటెక్నిక్ లేకపోవడం వల్ల విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక పోతున్నారు. ఓఎన్‌జీసీ, గెయిల్, రిలయన్స్ కంపెనీల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. విద్యాపరంగా మాది వెనుకబడిన జిల్లా. మొన్ననే డిగ్రీ కళాశాల ఇచ్చారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కూడా మంజూరు చేస్తే యువతకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.

మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ... 2024-25లో పాలిటెక్నిక్ కళాశాలల్లో 94శాతం సక్సెస్ రేటు ఉంది. ఇంత మంచి ఫలితాలు వస్తున్న పాలిటెక్నిక్ కళాశాలల్లో అడ్మిషన్లు అనుకున్న స్థాయిలో ఉండటం లేదు. అడ్మిషన్లు పెంచగలిగితే విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.

## సీఐఐ భాగస్వామ్య సదస్సు.. విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు



- సంస్థలతో అవగాహనా ఒప్పందాలపై ప్రత్యేక దృష్టి
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- విశాఖలో సదస్సు నిర్వహణపై మంత్రివర్గ ఉపసంఘం విస్తృత సమీక్ష
- భాగస్వామ్య సదస్సు-2025 అధికారిక వెబ్ సైట్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

ఉండవల్లి(చైతన్యరథం): విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సు విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పటిష్ట ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్ల పర్యవేక్షణకు సంబంధించిన వివిధ కమిటీల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం విస్తృత సమీక్ష నిర్వహించింది. మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఛైర్మన్ హోదాలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను వివరించడంతో పాటు వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉంది. ఒక్క జూమ్ కాల్ ద్వారా ఆర్సెల్లర్ మిట్టల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ ఏపీకి వచ్చింది. రాష్ట్రంలో ఇప్పటివరకు సాధించిన పెట్టుబడులు, తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక సంస్థల గురించి వివరించాలన్నారు. కార్యక్రమం అజెండాతో పాటు వేదిక రూపకల్పన, నమూనాపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రివర్గ ఉపసంఘం పలు సూచనలు చేసింది. అక్టోబర్ నెలలో వివిధ దేశాల్లో చేపట్టనున్న రోడ్ షోల గురించి అధికారులు వివరించారు. ఆహ్వానాలు, ప్రోటోకాల్, వసతి, రవాణా, భద్రత, నగర సుందరీకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, మీడియా, ప్రచారానికి సంబంధించిన ఏర్పాట్లను ఆయా కమిటీల ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా భాగస్వామ్య సదస్సు-2025 అధికార వెబ్ సైట్‌ను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 15 నెలల్లో 4,71,574 ఉద్యోగాలు

*(2వ పేజీ తరువాయి)*

95 శాతం నైపుణ్యం కలిగిన మానవ వనరులను సాధించటంలాంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నాం. వివిధ రంగాల్లో పెట్టుబడులకు అనుగుణంగా పాలసీలు తెచ్చాం.అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తున్నాం. పరిశ్రమలు వస్తే నీరు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే నీటిభద్రత విషయంపైనా దృష్టి పెట్టాం. ఈ లక్ష్యాల సాధనకు ఏం చేయాలన్న దానిపైనా ప్రణాళికలు సిద్ధంచేసుకున్నాం. ప్రొడెక్టు పర్ఫెక్షన్ నుంచి సర్క్యులర్ ఎకానమీ వరకూ వివిధరంగాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం” అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### ఇకపై విశాఖ నాలెడ్జీ సిటీ

“విశాఖలో రూ. 1కి భూమిఇస్తామంటే కొందరు వ్యతిరేకించారు. ఏడాదిలోనే టాప్ రేటెడ్ కంపెనీలు వస్తున్నాయి. 6 బిలియన్ డాలర్ల వ్యయంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. టీసీఎస్, యాక్సెంచర్, కాగ్నిజెంట్‌లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు వస్తున్నాయి. పోర్టు సిటీ, స్టీల్ సిటీనుంచి నాలెడ్జ్ ఎకానమీ సిటీగా విశాఖ రూపురేఖలు మారబోతున్నాయి. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లలో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తాయి. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ కారిడార్లలో ఆయా రంగాలకు చెందిన పెట్టుబడులు రాబోతున్నాయి. టూరిజానికి పారిశ్రామిక హోదానిచ్చి ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఎక్కువమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధానం రూపొందించాం. కారావాన్, హోంస్టేల ద్వారా పర్యాటకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50వేల హోటల్ రూముల నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాం.

దసరా అంటే కలకత్తా, మైసూరు లాంటి పట్టణాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు ఆ నగరాల సరసన విజయవాడను చేర్చేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రివర్ టూరిజం, ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, డెస్టినేషన్ వెడ్డింగ్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. ఎకో టూరిజంతోపాటు బీచ్ టూరిజం, టెంట్ సిటీల కోసం ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టాం. రాష్ట్రంలో 100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను అభివృద్ధిచేస్తున్నాం.21 ప్రసిద్ధ ఆలయాలను అభివృద్ధిచేస్తున్నాం. శ్రీశైలం దేవస్థానానికి త్వరలోనే ప్రధాని మోదీ రాబోతున్నారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. 2029-30నాటికి 160 గిగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా పని చేస్తున్నాం. ఈ రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మంత్రుల కమిటీని నియమించాం. స్ట్రాటజిక్ క్లస్టర్ల ద్వారా వివిధ రంగాల పరిశ్రమల్ని ఆకట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా”మని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### కుటుంబానికో పారిశ్రామికవేత్త

“క్వాంటం వ్యాలీ అమరావతి 2026 జనవరినాటికి సిద్ధమవుతుంది. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లను ఎగుమతి చేసే స్థితికి ఏపీ వస్తుంది. రాష్ట్రంలో 3 సెంట్రల్ యూనివర్సిటీలు, 20 అటానమస్, 255 ఇంజనీరింగ్ కాలేజీలు రాష్ట్రంలో ఉన్నాయి. ఏపీని ఓ నాలెడ్జి హబ్‌గా... ఫ్యూచర్ ఎకానమీకి కేంద్రంగా తయారు చేసుకుంటున్నాం. గవర్నెన్సు 4.0స్టేట్ డేటా లేక్‌తో ప్రభుత్వ విభాగాలను అనుసంధానించి పౌరసేవలను సులభంగా అందేలా చేస్తున్నాం. 734 సర్వీసులు వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. వీటితోపాటు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా కొత్త ఆవిష్కరణలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాం. వన్ ఫ్యామిలి, వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా పని చేస్తున్నాం. వీటన్నిటితో హెల్దీ, వెల్దీ హ్యాపీ ఏపీని ఆవిష్కరిస్తాం. ఏడాదిలో మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్ధిక వ్యవస్థగా భారత్ మారుతోంది. సంస్కరణల్ని, అవకాశాల్ని వినియోగించుకుని... సంపద సృష్టించాం. మంచి పబ్లిక్ పాలసీ వస్తే కోట్లాది జీవితాలు మారతాయి. యువ ఎమ్మెల్యేలు ఈఅంశాలను అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పాలసీలు రూపొందించడంలో భాగస్వాములు కావాలి” అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలి

**- మంత్రి లోకేష్ ఆకాంక్ష**

అమరావతి (చైతన్యరథం): వైరల్ ఫీవర్‌తో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని వైరల్ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ఆయన త్వరగా తేరుకుని, మంచి ఆరోగ్యాన్ని పొందాలని, ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేస్తున్న సేవలతో మనకు స్ఫూర్తినిస్తూ ఉండాలని.. అంతేకాక ఓజీ సినిమా అఖండవిజయాన్ని అభిమానులు, శ్రేయోభిలాషులతో జరుపుకునేందుకు ఆయన వీలయినంత త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## దుర్గగుడి ఆలయ కమిటీ సభ్యుల నియామకం

అమరావతి (చైతన్యరథం): విజయవాడ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయ బోర్డు సభ్యులుగా 16 మందిని నియమించింది, కొద్ది రోజుల క్రితం దేవాలయ కమిటీ చైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణని నియమించిన ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే.

### దుర్గగుడి ఆలయ కమిటీ సభ్యులు.....

1.అవ్వారు శ్రీనివాసరావు-విజయవాడ వెస్ట్-బీజేపీ, 2.బడేటి ధర్మారావు -విజయవాడ సెంట్రల్ -టీడీపీ, 3.గూడపాటి వెంటక సరోజినీ దేవి -మైలవరం- టీడీపీ, 4.జీవీ నాగేశ్వర్‌రావు-రేపల్లె-టీడీపీ, 5. హరికృష్ణ - హైదరాబాద్ -టీడీపీ తెలంగాణ, 6. జింకా లక్ష్మీ దేవి - తాడిపత్రి - టీడీపీ, 7. మన్నె కళావతి-నందిగామ -టీడీపీ. 8. మోరు శ్రావణి-దెందులూరు - టీడీపీ, 9. పద్మావతి ఠాకూర్ -విజయవాడ వెస్ట్ - జనసేన, 10. పనబాక భూ లక్ష్మి- నెల్లూరు రూరల్ - టీడీపీ, 11. పెనుమత్స రాఘవ రాజు - విజయవాడ సెంట్రల్ - బీజేపీ, 12. ఏలేశ్వరపు సుబ్రమణ్యకుమార్ - విజయవాడ ఈస్ట్, 13.సుకాశి సరిత- విజయవాడ వెస్ట్ - టీడీపీ, 14.తంబాళపల్లి రమాదేవి-నందిగామ-జనసేన,15.తోటకూర వెంకట రమణారావు-తెనాలి-జనసేన, 16.అన్నవరపు వెంకట శివపార్వతి-పెనమలూరు- టీడీపీ.

### స్పెషల్ ఇన్వైటీస్‌గా ఇద్దరు సభ్యులు నియామకం

1. మార్తి రమా బ్రహ్మం - విజయవాడ ఈస్ట్, 2. వెలగపూడి శంకర్ బాబు - పెనమలూరు - టీడీపీ

# ఎస్‌కేడీ వర్సిటీ అక్రమాలపై విచారణ కమిటీ

- 100రోజుల్లో నివేదిక రప్పించి బాధ్యులపై చర్యలు
- రాజకీయాలకతీతంగా వీసీల నియామకం
- వర్శిటీల్లో సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధం
- యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక
- అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 మధ్య జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. యూనివర్శిటీలో కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై ఎంక్వయిరీ కమిటీ వేస్తాం, వందరోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం 7వరోజు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూరరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ...పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందన్నారు. తాజాగా విశాఖ ఆంధ్ర యూనివర్శిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారు,అంబులెన్స్ ఉన్నా ఆ విద్యార్థిని కాపాడుకోలేకపోయాం. దాని వెనుక ఏదో ఉందని, కావాలని కొన్ని స్టూడెంట్స్ యూనియన్లు పాఠాలు జరగకుండా అడ్డుకోవడం బాధాకరం. ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంది, తప్పు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగానే ఉన్నాం. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదు. ఉన్నత విద్యను కలసికట్టుగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో విద్యార్థి సంఘాలు కూడా భాగస్వాములు కావాలి. మెరుగైన విద్య, కరిక్యులమ్‌పై చర్చిద్దాం. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నాం. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ - 100 వర్సిటీలో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు అప్పగించారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరం. సమస్యలపై విద్యార్థి సంఘాలతో చర్చించి, పరిష్కరించడానికి వీసీ నుంచి నావరకు అందరం సిద్ధంగా ఉన్నాం. ఉద్దేశపూర్వకంగా విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా డిగ్రీ కళాశాలల్లో కోర్సులను రూపొందించాల్సిన అవసరంఉంది, ఇందు కోసం సీరియస్‌గా కసరత్తు చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీల్లో



3,282 పోస్టులు ఖాళీగాఉన్నాయి.అనేక కోర్టు కేసుల కారణంగా విశ్వవిద్యాలయాల్లో రిక్రూట్‌మెంట్ జరగని మాట వాస్తవం. వందరోజుల యాక్షన్ ప్లాన్ తీసుకొని న్యాయపరమైన చిక్కులను తొలగించి, పకడ్బందీ నోటిఫికేషన్ ద్వారా యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు.

### రాజకీయ ప్రమేయం లేకుండా వీసీల నియామకం: ఎంఎస్ రాజు

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ... ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా విశ్వ విద్యాలయాలకు వీసీలను నియమించినందుకు లోకేష్‌కు ధన్యావాదాలు తెలుపుతున్నామన్నారు. 2019-24 మధ్య నాటి వైస్ చాన్సలర్లు.. యూనివర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చేశారు. ఎస్‌కెడి వర్సిటీ మాజీ వీసీ రామకృష్ణారెడ్డి నాటి ముఖ్యమంత్రి అండతో కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారు. వందకంప్యూటర్లు చోరీ అయ్యాయని ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ వాహనాలను రిజిస్ట్రార్, రెక్టార్ విహార యాత్రలకు వాడుకున్నారు. ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా 21 అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించారు. మాజీ వీసీ కుసుమకుమారి వాటిని ర్యాటిఫై చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేశారని ఆమెను సస్పెండ్ చేశారు. దీనిపై విద్యార్థిసంఘాలు కూడా కోర్టుకు వెళ్లాయి. ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ హేమచంద్రారెడ్డి వత్తిడికి తలొగ్గి 23-8-2022న రిజిస్ట్రార్ ఇంప్లీడ్ పిటిషన్‌కు విరుద్ధంగా 21 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను అసోసియేట్ ప్రొఫెసర్లుగా నియమించారు. రిజర్వేషన్ పాటించక పోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరిగింది. యూనివర్సిటీల్లో 2019-24 నడుమ రాజకీయ కార్యకలాపాలు నెరపిన వీసీలపై చర్యలు తీసుకోవాలని ఎంఎస్ రాజు కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ... ఎస్‌కె యూనివర్సిటీలో టీచింగ్ పోస్టులు 235కి గాను 40 మాత్రమే భర్తీచేశారు, 185 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2014-19 నడుమ ఎస్‌కె వర్సిటీలో 4వేల పైచిలుకు అడ్మిషన్లు ఉండగా, ఇప్పుడు 800కి పడిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీకళాశాలల్లో 34శాతం మాత్రమే అడ్మిషన్లు ఉన్నాయి. ఎస్‌కె వర్సిటీలో టైమ్ స్కేల్, మినిమమ్ స్కేల్‌తో గత 25 ఏళ్లుగా 280మంది పనిచేస్తున్నారు. వారిని రెగ్యులర్ చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు.

# అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ



- 2025-26 విద్యాసంవత్సరం నుంచే అడ్మిషన్లు
- 20 శాతం సీట్లు స్థానికులకే
- శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేష్
- ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
- పరిశోధనల ప్రోత్సాహానికి ప్రైవేటు వర్సిటీల సవరణ బిల్లు
- నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహణకు సభ ఆమోదం

అమరావతి (చైతన్యరథం): అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని తీసుకుని ఏపీకి ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి (IIULER) మంజూరు చేయించారు.. ఇందుకు శాసనసభ తరపున గవర్నర్‌కి ధన్యావాదాలు. ఈ యూనివర్సిటీని అమరావతిలో ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. దీనికి అనుబంధంగా అసోసియేట్ ఇనిస్టిట్యూషన్స్ (ఆర్బిట్రేషన్ సెంటర్, మీడియేషన్, కన్సల్టేషన్ సెంటర్ ఫర్ కంటిన్యూయింగ్ లీగల్ ఎడ్యుకేషన్, జ్యుడీషియల్ ట్రెనింగ్ సెంటర్) ఏర్పాటు చేయాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ చెప్పారు. ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి (IIULER), ఏపీ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లులను మంత్రి నారా లోకేష్ శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టగా, ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇందులో అడ్మిషన్లను కూడా 2025-26లో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో 20శాతం సీట్లు రాష్ట్రంలోని స్థానికులకే ఇవ్వాలని బిల్లులో పొందుపర్చాం. కేవలం లీగల్ ఎడ్యుకేషన్ మాత్రమే కాకుండా పీజీ, పీహెచ్‌డీ వంటి పరిశోధనలకు కేంద్రంగా ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని మంత్రి లోకేష్ తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 1986లో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ బెంగుళూరులో ఏర్పాటుచేసింది. అది భారతదేశానికి మోడల్ లా యూనివర్సిటీగా రూపుదిద్దుకుంది. 1993లో చీఫ్ జస్టిస్ కాన్ఫరెన్స్‌లో అన్ని రాష్ట్రాల్లో లా యూనివర్సిటీలు ఏర్పాటుచేయాలని తీర్మానించారు. న్యాయ పరిశోధనకు మనదేశంలో మోడల్ లీగల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్లు ఏర్పాటుచేయాలన్న లక్ష్యంతో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్‌ను ఏర్పాటుచేశారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యాన ఇప్పటికే గోవాలో IIULER ఏర్పాటుచేశారు. ఈ బోర్డులో సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు సభ్యులుగా ఉంటారని మంత్రి తెలిపారు. ఈ యూనివర్సిటీకి అమరావతిలో 55ఎకరాలను చదరపు మీటర్ రూపాయి లీజు చొప్పున కేటాయించాం. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ యూనివర్సిటీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తారు. ఇందులో రాష్ట్ర కోటా 20శాతం ఉంటుంది. అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి వచ్చినపుడు పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉంది. అందుకు అద్భుతమైన ఉదాహరణ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ). మహారాష్ట్ర, తమిళనాడుకు వెళ్లాల్సిన ఐఎస్‌బీని చంద్రబాబునాయుడు పోటీపడి ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. దానివల్ల హైదరాబాద్‌లో ఆ ప్రాంత రూపురేఖలు మారాయి. అక్కడ విద్యనభ్యసించిన అన్ని సామాజిక వర్గాల వారు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారు. రాబోయే రోజుల్లో ఏపీకి పెద్దఎత్తున ప్రతిష్టాత్మక సంస్థలను రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి లోకేష్ చెప్పారు.

### గ్లోబల్ యూనివర్సిటీల రప్పించడానికే సవరణబిల్లు

ఏపీ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లులను మంత్రి నారా లోకేష్ సభలో ప్రవేశపెడుతూ... విశ్వవిద్యాలయాల్లో హైక్వాలిటీ ఎడ్యుకేషన్, రీసెర్చి ఓరియంటెడ్, ఇండస్ట్రీ రిలవెంట్ హయ్యర్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా 11-1-2016న ఆనాటి ప్రభుత్వం ప్రైవేటు యూనవర్సిటీ యాక్ట్‌ను తీసుకువచ్చిందన్నారు. ఇందులో భాగంగా గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ విశ్వవిద్యాలయాలను ఏర్పాటుకు అనుమతించాలని నిర్ణయించారు. దీనిద్వారా రాష్ట్రంలో 14ప్రైవేటు యూనివర్సిటీలు వచ్చాయి. యాక్ట్ 40, 2023కి సంబంధించి గత వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా టాప్ -100 గ్లోబల్ వర్సిటీలతో కంపల్సరీ జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉంటేనే అనుమతించాలని నిబంధన విధించింది. యుజిసి 2022లో.. న్యాక్ 3.0లో కనీసం 3 గ్యాడ్యుయేట్ బ్యాచ్‌లు, ఎన్‌ఐఆర్‌ఎఫ్ టాప్ -100 ఉంటేనే జాయింట్ డిగ్రీలు ఇవ్వగలుగుతారని చెప్పింది. న్యాక్ అర్హత సాధించడానికి గ్రీన్ ఫీల్డ్ యూనివర్సిటీలకు కనీసం ఆరు సంవత్సరాలు పడుతుంది. గత ప్రభుత్వం విధించిన నిబంధన వల్ల ఏపీకి ప్రైవేటు యూనివర్సిటీలు రాలేదు, పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఇతర రాష్ట్రాలతో పోటీపడి ప్రపంచంలో ఉన్న విశ్వవిద్యాలయాలను ఏపీకి రప్పించాలన్న ఉద్దేశంతో జాయింట్ సర్టిఫికేషన్ నిబంధనను తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఏపీలో పెద్దఎత్తున ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించాల్నదే మా లక్ష్యం. దీనివల్ల మెరుగైన పరిశోధనలు జరగడమేక గాక స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. మన ప్రాంతంలో వచ్చే పరిశ్రమలకు అనుగుణంగా ప్రత్యేకమైన కరిక్యులమ్ తేవడానికి దీనిద్వారా అవకాశమేర్పడుతుంది. గ్లోబల్ బెంచ్ మార్క్‌కు అనుగుణంగా ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెంచడానికి ఆస్కారమేర్పడుతుంది, ప్రైవేటు వర్సిటీల వల్ల మెరుగైన అవకాశాలు లభిస్తాయి, సింగపూర్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీని పరిశీలించాం, ఇప్పుడు సబ్జెక్ట్ స్పెసిఫిక్ యూనివర్సిటీలు కూడా వస్తున్నాయని మంత్రి లోకేష్ చెప్పారు.

### మెగా డీఎస్సీ నిర్వహణ గర్వకారణం

అదోని నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు అక్కడ ప్రజలు పనులకోసం వలసవెళ్లడం చూశాను. ఒకేరోజు వలసవెళ్లిన 140వాహనాలు గమనించాను. ఆలూరు, మంత్రాలయం, ఆదోనిలో నీళ్లకోసం బిందెలు మోసుకెళ్లడం చూశాను. ప్రతి ఇంటికి కుళాయి ఇవ్వాలన్నది అక్కడినుంచి వచ్చిన ఆలోచనే. అక్షరాస్యత, ఎన్‌రోల్‌మెంట్, విద్యకు సంబంధించిన అంశాల్లో కర్నూలు జిల్లా వెనుకబడి ఉంది. ప్రభుత్వ విద్యను అక్కడ బలోపేతం చేయాలని, రిక్రూట్‌మెంట్‌లు పెంచాలని అధికారులకు చెప్పాను. కర్నూలు జిల్లాపై ఎక్కువ శ్రద్ధ పెట్టాం. డీఎస్సీలో ఎక్కువ పోస్టులను కర్నూలు జిల్లాకే ఇచ్చాం. యువగళంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రజాప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటామని మంత్రి లోకేష్ చెప్పారు. ఎలాంటి ఆరోపణలకు తావీయకుండా స్పోర్ట్స్ కోటాతో సహా అన్ని రిజ్వర్వేషన్లు డీఎస్సీలో అమలుచేశాం. విద్యాప్రమాణాల మెరుగుదలకు కమిట్‌మెంట్‌తో పనిచేస్తాం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతిఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. మెగా డీఎస్సీ నిర్వహణ కూటమి ప్రభుత్వానికి గర్వకారణమని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం రోజున బాలల అసెంబ్లీ నిర్వహణకు మంత్రి లోకేష్ ప్రతిపాదించగా, శాసనసభ ఆమోదం తెలిపింది. దీనిపై మంత్రి లోకేష్ మాట్లాడుతూ...గత సమావేశాల్లో బాలల అసెంబ్లీ నిర్వహణని ప్రతిపాదించానన్నారు. చట్టసభల నిర్వహణపై పిల్లలకు అవగాహన ఏర్పడుతుంది. అప్పుడే సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు వస్తుంది. కేవలం హక్కులేకాదు, బాధ్యతలు కూడా ఉంటాయని బాలలకు తెలుస్తాయన్నారు.

# తీవ్ర అల్పపీడనంపై అప్రమత్తం

**- అధికారులతో హెూం మంత్రి అనిత సమీక్ష**

**- పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి**

అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హెూం మంత్రి



ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పొంగిపొర్లే కాలువలు, రహదారులు దాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిథిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించి, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అన్నారు.

**నేడు తీరందాటే అవకాశం**

వాయవ్య, మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. పశ్చిమ దిశగా కదిలి మరికొద్ది గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథ్‌కుమార్ తెలిపారు. శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్లు చెప్పారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, పశ్చిమగోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వాయుగుండం ప్రభావంతో కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ఐదు రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కృష్ణపట్నం ఓడరేవు మినహా మిగతా అన్ని ఓడరేవుల్లోనూ మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

## సుస్థిర నగరాల అభివృద్ధికి ఎస్‌పీఏ సహకారం

**- మంత్రి నారాయణ సమక్షంలో ఒప్పందం**



*అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సుస్థిర నగరాల నిర్మాణం కోసం అవసరమైన నివేదికల రూపకల్పనకు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ సహకరించనుంది. దీనికి సంబంధించి మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ, విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్.. కేంద్ర విద్యాశాఖ పరిధిలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రతిష్టాత్మక సంస్థ కావటం విశేషం. సచివాలయంలో మంత్రి నారాయణ సమక్షంలో శుక్రవారం మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ సిరికొండ రమేష్ మధ్య ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ విద్యుల్లత, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ ఎన్పీ రామకృష్ణా రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ ప్లానింగ్, సస్టెయినబుల్ డెవలప్‌మెంట్‌లో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ రీసెర్చ్, కెపాసిటీ బిల్డింగ్ చేసేలా సహకారం అందించనుందన్నారు. పలు అంశాల్లో మున్సిపల్ అధికారులు, సిటీ ప్లానర్లు, ఇతర స్టేక్ హెల్డర్స్‌కు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణాత్మకమైన పట్టణాల అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. విద్యా నైపుణ్యాలతో పాలనను కలపడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. మున్సిపల్ శాఖలో ఉన్న టౌన్ ప్లానింగ్, ఇతర విభాగాలు లేటెస్ట్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, పరిశోధనలు సాగించేందుకు ఈ ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు. అమరావతితో పాటు భవిష్యత్తుకు అవసరమైన అర్బన్ డెవలప్‌మెంట్ కు ప్లానింగ్ స్కూల్ సహకరిస్తుందన్నారు.*

*పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ..రాష్ట్రంలో నిర్మించే మెట్రో ప్రాజెక్ట్‌లు పర్యావరణ హితంగా ఉండేలా స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ సహకరిస్తుందన్నారు. నగరాల్లో జీఐఎస్ మాస్టర్ ప్లాన్ ల తయారీకి కూడా సహకరిస్తుందన్నారు. ఈ ఎంఓయూ ద్వారా శాఖాపరంగా వచ్చే కీలక మార్పుల ద్వారా దేశంలోనే సుస్థిర పట్టణాభివృద్ధిలో ఏపీ ముందజలో వేసే అవకాశం ఉంటుందన్నారు.*

## ప్రభుత్వ విజయాలపై బురదజల్లుతారా?

- ❑ **హామీలన్నీ అమలు చేస్తున్నాం**
- ❑ **వైసీపీ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు విమర్శలు**
- ❑ **మండలిలో మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం**



అమరావతి (చైతన్యరథం): అభివృద్ధి, సంక్షేమం, విశ్వసనీయతకు కూటమి ప్రభుత్వం ప్రతిరూపమైతే ద్రోహం, అవినీతి, అహంకారం వైసీపీ అసలు నిజస్వరూపమని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. శాసనమండలిలో శుక్రవారం సూపర్ సిక్స్ పథకాలపై జరిగిన చర్చలో వైసీపీ సభ్యుల విమర్శలను మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో తిప్పికొట్టారు. ప్రజలను అన్నివిధాలా మోసం చేసి వారి తిరస్కారానికి గురైన వైసీపీ.. కూటమి ప్రభుత్వ విజయాలపై నీతులు చెప్పడం హాస్యాస్పదం అన్నారు. వైసీపీ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కూటమి విజయాలపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించి, 9.5 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారు, ఉద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు... ప్రతి శాఖలో అప్పులు చేశారు. పేదల కడుపు నింపుతున్న అన్న క్యాంటిన్లను తొలగించవద్దని ఆనాడు అసెంబ్లీలో జగన్ ను వేడుకున్నాం. కానీ జగన్ మనసు కరగలేదు. కక్షగట్టినట్లుగా పేదలకు రూ.5 భోజనాన్ని దూరం చేశారు. వైసీపీ హయాంలో రైతు భరోసా అంటూ రైతుల్ని మోసం చేశారు...12,500 పెట్టుబడి సాయంలో కేంద్రం సాయాన్ని కలిపి ఇచ్చి రైతుల్ని దగా చేశారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని నిరుద్యోగులను నిండా ముంచారు. నేడు శ్రీరంగ నీతులు మాట్లాడుతున్నారు.. సిగ్గుందా. ప్రజలు వైసీపీని తిరస్కరించారు. బుద్ధి తెచ్చుకుని ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వడం నేర్చుకోండి. వైసీపీ కార్యకర్తలకే వాలంటీర్ల ఉద్యోగాలు ఇచ్చారు, అధికారంలో ఉన్నప్పుడే వాటిని రెన్యూవల్ చేయలేక చేతులెత్తేశారు. గత ప్రభుత్వంలో స్థానిక ఎన్నికలలో ప్రత్యర్థి పార్టీలకు నామినేషన్లు వేసే అవకాశం లేకుండా చేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో జరిగిన పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా అన్ని పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ విధంగా నెరవేరుస్తామని కొంత ఆందోళన చెందాం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, కేంద్రంలో మోదీ నాయకత్వం వలనే హామీలు విజయవంతంగా అమలు చేసాం. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని 47 లక్షల మంది రైతులకు అందచేశాం. 3 లక్షల కౌలు రైతులకు 10 వేలు చొప్పున రెండవ విడతలో అందచేయబోతున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**బీసీ స్టడీ సర్కిల్ ద్వారా..**

## త్వరలో ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి**

**- వంద మంది బీసీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్**

**- డీఎస్సీకి కూడా ఉచిత కోచింగ్ అందజేస్తాం**

**- మంత్రి సవితను సత్కరించిన స్టడీ సర్కిల్ ఉద్యోగులు**



అమరావతి (చైతన్యరథం): బీసీ స్టడీ సర్కిల్ ద్వారా త్వరలో సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్‌లో మంత్రి సవితను ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వచ్చినందుకు మంత్రిని వారు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివిధ పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్య ర్థులకు ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా త్వరలో సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత తొలి విడతగా 83 మందికి సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందజేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు మరో బ్యాచ్‌కు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ బ్యాచ్‌లో వంద మంది వరకూ ఉంటారని తెలిపారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ప్రభుత్వం ఏటా డీఎస్సీ నిర్వహించాలని నిర్ణయించిందని, బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత కోచింగ్ కూడా అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో 270మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపిక కావడానికి కృషి చేసిన బీసీ స్టడీ సర్కిల్ సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రి సవితకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని దుర్గమ్మను ప్రార్థించా

- అమ్మవారి సేవలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు
- దసరా ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మీ దేవి అవతారాన్ని దర్శించుకున్న మంత్రి
- ఆప్యాయంగా ప్రజలను పలకరించి, సదుపాయాలపై వాకబు చేసిన వైనం



విజయవాడ (చైతన్యరథం): దసరా ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మి అవతారంలో వెలసిన దుర్గమ్మను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు మంత్రి అచ్చెన్నాయుడ ని ఆశీర్వదించారు. ఆలయ ఈవో శీనా నాయక్ అమ్మవారి ఫొటోను మంత్రికి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దసరా మహోత్సవాలు ప్రజలందరికీ శక్తి, శాంతి, ఐశ్వర్యం ప్రసాదించే పవిత్ర సమయంలో.. మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన దూరదృష్టి, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పునాది వేస్తోంది. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో పాటు, ప్రతి పేద కుటుంబంలోనూ వెలుగులు నింపేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అలాగే, ప్రజలు సుఖశాంతులతో జీవించాలనే ఆకాంక్షతో సీఎం చంద్రబాబు తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజాసేవకు ప్రతిరూపం. ఇలాంటి నాయకత్వం ఉండటం రాష్ట్రానికి దైవకృపతో సమానం అని పేర్కొన్నారు. దసరా శక్తి పండుగ. దుర్మార్గంపై సత్యం గెలిచిన శుభసందేశాన్ని అందరికీ గుర్తు చేసే ఈ పర్వదినంలో, మనమంతా ఐక్యంగా ఉండి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుదామని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

**సౌకర్యాలపై ఆరా**

నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, మంచి నీటి సరఫరా, ప్రసాదాలు, ఇతర సదుపాయాలను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు. భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ ఏ ప్రాంతం నుండి వచ్చారో అడిగి తెలుసుకుని, సౌకర్యాలు ఎలా ఉన్నాయంటూ అందరినీ ఆరా తీశారు. ఇబ్బంది లేకుండా వసతులు ఉన్నాయంటూ ప్రజలు సమాధానం చెప్పారు.

## క్రీడా సంఘాలకు శాప్ గుర్తింపు తప్పనిసరి

- శాప్ చైర్మన్ రవినాయుడు వెల్లడి
- 86వ శాప్ బోర్డు సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం



విజయవాడ (చైతన్యరథం): నేషనల్ స్పోర్ట్స్ కోడ్ ప్రకారం క్రీడా సంఘాలకు శాప్ గుర్తింపు తప్పనిసరని శాప్ చైర్మన్ రవినాయుడు తెలిపారు. ఆ మేరకు శాప్ బోర్డు నిర్ణయం తీసుకుందన్నారు. ఆయన అధ్యక్షతన 86వ శాప్ బోర్డు సమావేశం శుక్రవారం జరిగింది. శాప్ ఎండీ ఎస్.భరణి, డైరెక్టర్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో క్రీడాభివృద్ధికి సంబంధించి పలు అంశాలకు శాప్ బోర్డు ఆమోదం తెలిపింది. ఎస్సీ కాంపోనెంట్ కింద కొండపి, పాయకరావుపేట, గోపాలపురం నియోజకవర్గాల్లో క్రీడా వికాస కేంద్రాల అభివృద్ధికి ఆమోదం తెలిపింది. కుప్పంలో కేవీకే ఏర్పాటుకు, విజయనగరంలో ఏపీ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ పునర్నిర్మాణానికి, ప్రతి ఏటా అమరావతి స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా శాప్ వార్షిక క్యాలెండర్ రూపొందించాలని నిర్ణయించినట్లు చైర్మన్ రవినాయుడు తెలిపారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక..

## సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు

- రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మత్తులు
- మరో రూ. 104 కోట్లతో నూతన హాస్టళ్ల నిర్మాణం
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం నాడు శాసనసభలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డా. స్వామి మాట్లాడుతూ.... విశాఖ జిల్లా పెందుర్తిలో బాలికల కాలేజీ వసతి గృహ నిర్మాణం కోసం రూ.3 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. పెందుర్తిలోని బాలికల వసతి గృహానికి రూ. 8.65 లక్షలతో, బాలుర కాలేజీ వసతి గృహానికి రూ. 13.20 లక్షలతో మరమ్మతులు చేశామని మంత్రి తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 143 కోట్లతో రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో మరమ్మతులు చేశామన్నారు. టాయిలెట్ల నిర్మాణానికి ప్రత్యేకంగా రూ. 23 కోట్లు కేటాయించామన్నారు. మరో రూ. 104 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నామని మంత్రి డా. స్వామి తెలిపారు.

# యోగా కోసం ప్రత్యేక ప్రచార పరిషత్

- విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతిలో ప్రచార కేంద్రాలు
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో వైద్యారోగ్యశాఖ నిర్ణయం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో యోగ ప్రచార పరిషత్ (ఏపీవైపీపీ) ఏర్పాటుకాబోతుంది. యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనలను ప్రోత్సహించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలకు ఉపక్రమించింది. దీని ఏర్పాటుకు సుమారు రూ. 10 కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా వేశారు. పరిషత్ ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి కేంద్రాలుగా ప్రచార కేంద్రాలు ఏర్పాటవుతాయి. పరిషత్ చైర్మన్‌గా వైద్యారోగ్య శాఖా మంత్రి వ్యవహరిస్తారు. ఇందులో పలువురు నిష్ణాతులు సభ్యులుగా ఉంటారు. యోగా, ప్రకృతి వైద్యం, ప్రజారోగ్యం రంగాలకు చెందిన నిపుణులతో విడిగా ప్యానెళ్ల కమిటీలు ఏర్పాటవుతాయి.

**విస్తృత ప్రయోజనాలే లక్ష్యంగా...**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ లో ఏర్పాటైన యోగాధ్యయన పరిషత్‌ను ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని పదో షెడ్యూలులో చేర్చారు. పర్యవసానంగా, భౌగోళికంగా హైదరాబాదులో ఉన్న 4 యూనిట్లు తెలంగాణ రాష్ట్ర పరిధిలోకి వెళ్లాయి. దీంతో రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యం, పరిశోధనల్ని ప్రోత్సహించేందుకు యూనిట్లు లేవు. ఈ క్రమంలోనే కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు-2025 రాష్ట్రంలో విజయవంతంగా జరిగాయి. యోగాంధ్ర-2025 ప్రచార సమీక్ష సమావేశాల సందర్భంగా రాష్ట్రంలో ప్రకృతి వైద్యం, యోగా ప్రయోజనాలు, పాఠశాల విద్యలో యోగాను సిలబస్‌గా ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా యోగా పరిషత్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ఆయుష్ అధికారులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దీనిపై విపులంగా చర్చించారు. అనంతరం పరిషత్ ఏర్పాటు, కార్యకలాపాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు ఎలా ఉండాలన్న దానిపై ఆయుష్ శాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. వార్షిక వ్యయం కింద రూ.5 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేసింది. సుమారు 70 మంది వరకు సిబ్బంది, నిపుణులు అవసరమవుతారని అంచనా.

**రాష్ట్రంలో 4 ప్రచార కేంద్రాలు**

సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం కింద పరిషత్ ఏర్పాటవుతుంది. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి అదనంగా గ్రాంట్లు పొందే వీలుంది. ఈ పరిషత్ ద్వారా ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అభ్యాసకులకు యోగా, ప్రకృతి వైద్యంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. ఈ రంగంలో పరిశోధనలు జరుగుతాయి. రాష్ట్ర ప్రజల్లో యోగా, ప్రకృతి వైద్యం ప్రాధాన్యతపై అవగాహన పెంచడమే ధ్యేయంగా పరిషత్ కార్యకలాపాలుంటాయి. ఆరోగ్య సంరక్షణ, జీవనశైలి విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలో 26 జిల్లాలకు కలిపి విశాఖ, విజయవాడ, ఒంగోలు, తిరుపతి లలో అధ్యయన, ప్రచార కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.

విశాఖపట్నం ప్రచార కేంద్రం పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలున్నాయి. విజయవాడ కేంద్రం పరిధిలో కాకినాడ, తూర్పుగోదావరి, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలున్నాయి. ఒంగోలు కేంద్రం పరిధిలో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలున్నాయి. తిరుపతి కేంద్రం పరిధిలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలున్నాయి.

# దసరా ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్ష



విజయవాడ (చైతన్యరథం): నగరంలో జరుగుతున్న దసరా ఉత్సవాల భద్రతా ఏర్పాట్లను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోడ్రన్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన ఆయన, భద్రతా చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ లక్ష్మీశా, పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు, ఎస్పీ ఆనందరెడ్డి, ఏసీపీ పావని తదితర అధికారులు పాల్గొన్న ఈ సమీక్షలో ఎంపీ శివనాథ్ భద్రతా వ్యవస్థను సమగ్రంగా ఆరా తీశారు. సీసీ కెమెరాలు, డ్రోన్‌ల ద్వారా జరిగే పర్యవేక్షణపై పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ప్రతి వేదిక వద్ద (రియల్ టైమ్) మానిటరింగ్ సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలియజేశారు.

**భద్రతా చర్యలపై ఎంపీ సూచనలు..**

ఉత్సవాల్లో పాల్గొనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీ అధికారులకు ఎంపీ సూచించారు. ప్రతి వేదిక వద్ద భద్రతా సిబ్బంది తగిన సంఖ్యలో ఉండాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సౌకర్యాలు, అగ్నిమాపక సిబ్బంది, సహాయక బృందాలు సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని ఆయన తెలిపారు.

**సమన్వయంతో విజయవంతం చేయాలి..**

దసరా ఉత్సవాలను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే ప్రాధాన్యం కావాలని, ఉత్సవాల్లో ఆనంద వాతావరణం నెలకొనేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, సురక్ష కమిటీ కన్వీనర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయడానికి సూచనలు చేశారు. మొత్తం మీద దసరా ఉత్సవాల విజయవంతం కోసం భద్రత, ట్రాఫిక్, అత్యవసర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ శివనాథ్ చేసిన సూచనలు ఈ సమీక్షలో ప్రధానాంశాలుగా నిలిచాయి.

# పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే : కేడీసీసీ బ్యాంకు అధ్యక్షులు నెట్టెం రఘురాం



విజయవాడ (చైతన్యరథం): పారదర్శకంగా మెగా డీఎస్సీను నిర్వహించడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంకు అధ్యక్షులు నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో ఈ మెగా డీఎస్సీని సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లోనే నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించడం జరగడం హర్షణీయమన్నారు. శుక్రవారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యువగళం పాదయాత్ర సందర్భంగా ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఉన్న పరిస్థితులు గమనించి డీఎస్సీతో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మొదటి సంతకం డీఎస్సీపై పెట్టడం జరిగిందన్నారు. నిరుద్యోగుల కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను సైతం వైసీపీ 24 కేసులు వేసి అడ్డుకోవడం దారుణమన్నారు. ఎన్ని అవంతరాలు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొని పూర్తి చేసిన ఘనత లోకేష్‌కి దక్కిందన్నారు. విద్యా వ్యవస్థ సంస్కరణలో భాగంగా విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు, స్టూడెంట్-టీచర్ రేషియోకి సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యా రంగం బాగుపడుతుందని లోకేష్ ఆ రకంగా కూడా చర్యలు తీసుకున్నారు. గత 14 నెలలుగా ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సమర్థవంతంగా సంస్కరణలు లోకేష్ అమలు చేస్తున్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న 15 సంవత్సరాల పాలనలో దాదాపు 1,96,000 (లక్షా తొంభై ఆరు వేల) ఉపాధ్యాయ ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని, ఉపాధ్యాయుల బదిలీల విషయంలో కౌన్సిలింగ్ ప్రవేశపెట్టి ప్రతిభ ఆధారంగా నిర్వహించడం చంద్రబాబునాయుడు హయాంలో ప్రారంభమైందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్‌రెడ్డి ఒక్కసారి కూడా డీఎస్సీ నిర్వహించలేదని, ఉద్యోగాలు ఇవ్వకపోవడమే కాకుండా, విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు చదువులు మానేశారని, స్కూళ్లకు వెళ్లలేదని పేర్కొన్నారు.

# ఎంపీ సానా సతీష్‌బాబు ప్రజాదర్బార్‌కు పోటెత్తిన అర్జిదారులు



కాకినాడ (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు శుక్రవారం అర్జిదారులు పోటెత్తారు. శుక్రవారం 23వ ప్రజా దర్బార్‌లో బియ్యం కార్డు మంజూరు, కార్డుల్లో పేరు మార్పులు-చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ-ఉపాధి అవకాశాలు, ఇల్లు స్థలాలు, వంటి అంశాలపై మొత్తం 22 వినతులు అందాయి. అందులో 10 సమస్యలు వెంటనే పరిష్కరించగా, మిగతావి సంబంధిత అధికారులకు పంపి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు ప్రారంభించామని కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. నాయకులు ఆనంద్ న్యూటన్, చింతపల్లి అర్జున్ మాట్లాడుతూ... "ప్రజా దర్బార్‌కు జిల్లాలోని నలుమూలల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు తమ సమస్యలను నేరుగా వినిపించి, వెంటనే పరిష్కారం పొందుతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాల కోసం పెద్ద సంఖ్యలో అర్జీలు సమర్పిస్తున్నారు" అని పేర్కొన్నారు.

# ఈనెల 27,28 న రామచంద్రపురంలో ఉద్యోగమేళా

రామచంద్రపురం (చైతన్యరథం): రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 27, 28 తేదీల్లో ఉదయం 10 గంటలకు రామచంద్రపురంలోని ఉపాధి భవన్‌లో జాబ్ మేళా జరుగుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాలో ఈ నెల 27 న హైదరాబాద్ తుక్కుగూడ, మల్లాపూర్, శంషాబాద్‌కు చెందిన సంటెక్ సోలార్ ఎనర్జీ, ఎలక్ట్రో సర్క్యూట్ సిస్టం, జి ఎం ఆర్ ఎయిర్ పోర్ట్ లలో టెక్నిషన్స్, క్వాలిటీ డిపార్ట్మెంట్, స్కానింగ్ మరియు సిస్టం ఆపరేటర్ లుగా 18 నుండి 28 సంవత్సరాలలోపు ఇంటర్, డిగ్రీ,బిటెక్, డిప్లొమా, ఐటిఐ చదివిన 15000/- నుండి 25000/- జీతముతో పని చేయుటకు. అలాగే ఈ నెల 28న తుక్కుగూడ, మేడ్చల్, మియాపూర్‌కి చెందిన ప్రీమియర్ ఎనర్జీ, రేడియంట్ ఎలక్ట్రానిక్స్, రెసొల్యూట్ స్టార్, వెం టెక్నాలజీస్ లలో టెక్నిషన్స్, క్వాలిటీ డిపార్ట్మెంట్‌లుగా 18 నుండి 28 సంవత్సరాలలోపు ఇంటర్, డిగ్రీ, బి టెక్, డిప్లొమా, ఐటిఐ చదివిన 15000/- నుండి 25000/- జీతముతో పని చేయుటకు కావలెను అని ఒక ప్రకటనలో కోరారు.

# సి.బి.ఎన్ బ్రాండ్, లోకేష్‌బాబు కృషితో ఏపీకి దిగ్గజ ఐటీ సంస్థలు

**●ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గానికి రెండు యం.ఎస్.యం.ఈలు కేటాయించినందుకు ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీ వేదికగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జరిగిన ఏపి శాసనసభ సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక పాలసీను ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బ్లూ ప్రింట్‌గా అభివర్ణించారు. ప్రస్తుతం ఏపీలో పరిశ్రమల అభివృద్ధికి అమలు చేస్తున్న స్ట్రాటజీ 4.0 మరియు పారిశ్రామిక ప్రోత్సాహకాలు బ్రాండ్ ఆంధ్రాను పునరుద్ధరించే విధంగా ఉన్నాయని తెలిపారు. బ్రాండ్ సి.బి.ఎన్, లోకేష్ బాబు కృషితో దిగ్గజ ఐటీ సంస్థలైనా టి.సి.ఎస్, గూగుల్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలి వస్తున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో అశోక్‌లేలాండ్ కంపెనీని వెనక్కి తీసుకొచ్చామని, ముఖ్యమంత్రి సహకారంతో పాత ధరలకే పరిశ్రమలకు భూములను కేటాయించామని గుర్తు చేశారు. మల్లవల్లి ఎస్.ఈ.జెడ్‌ను అభివృద్ధి చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు చేపట్టామని తెలిపారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో 31% ఎయిర్ ట్రాఫిక్ పెరిగిందని దానికి అనుగుణంగా విమానాశ్రయ విస్తరణ పనులను వేగంగా చేపడుతున్నామని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో 15 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో 2024కి ముందు 2800గా ఉన్న ఎంప్లాయిమెంట్ సంఖ్య ప్రస్తుతం 6000కు చేరిందని తెలిపారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిపాలన భవనం, 132 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ మరియు నీటి సౌకర్యం తదితర అంశాలను త్వరితగతిన ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీరపనేనిగూడెంలో ఎం.ఎస్.ఎం.ఈను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2029 నాటికి 30 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

# అమ్మ వారికి 1008 కిలోల మహా నైవేద్యం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): శ్రీదేవి నవరాత్రులు మహోత్సవాల సందర్భంగా దేవీచౌక్లోని అమ్మవారికి ఆదిరెడ్డి కుటుంబసభ్యులు మహా నైవేద్యం సమర్పించారు. రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మలు హాజరై అమ్మ వారికి 1008 కేజీల మహా నైవేద్యం సమర్పించి, 1008 మంది ముత్తైదవులకు 1008 దుర్గాదేవి అమ్మ వారి రూపులు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆదిమూలం రామకృష్ణ, లక్ష్మీ పద్మజ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవిచౌక్ వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయం : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం జమీందారీ వ్యవస్థపై ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా నగరంలోని రజకసత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పోరాటం చరితాత్మకమన్నారు. భూమి నాది, పంట నాది.. మీ పెత్తనమేంటని దొరలని ప్రశ్నించిన వీరనారి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడటానికి ధైర్యం కావాలని, అప్పుడే బానిసత్వాన్ని జయించవచ్చని చాటిచెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారంటే ఆమె పోరాటం గొప్పతనం తెలుస్తోందని చెప్పారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

●అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో శుక్రవారం జీరో అవర్‌లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. చిట్యాల ఐలమ్మ జయంతి రోజున ఎమ్మెల్యే గళ్ళా మాధవి రజకుల గళాన్ని అసెంబ్లీలో వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... "అధ్యక్షా, రిజర్వేషన్ లేకుండా అన్ని కులాలూ సమానంగా అభివృద్ధి చెందే రోజు రావాలని నా మనసులో ఎల్లప్పుడూ ఉంటుంది. కానీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కొన్ని కులాల అభ్యున్నతికి రిజర్వేషన్ ఒక పెద్ద ఊతం అవుతోంది. జనాభాలో 6% ఉన్న రజకులకు 2% కూడా విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు రావట్లేదన్న వాస్తవం మన ముందుంది." అని అన్నారు. "దేశంలో 17 రాష్ట్రాల్లో రజకులు ఇప్పటికే ఎస్సీ జాబితాలో ఉన్నారు. రజకుల స్థితిని గమనించి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారకరామారావు 1985లోనే కేంద్రానికి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని లేఖ రాశారు." అని గుర్తు చేశారు. "తరువాత 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయంలో గట్టి కృషి చేశారు. రజకుల ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ." అని తెలిపారు. "రజక జాతి ఆశీస్సులతో చట్టసభల్లో మొట్టమొదటిసారి గళం విప్పే అవకాశం ఇచ్చిన నా ప్రియతమ నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి నా పాదాభివందనాలు." అని అన్నారు. "రాష్ట్ర రజక జాతి బిడ్డల తరపున రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే ప్రతిపాదనను కేంద్రానికి పంపాలని ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిని అభ్యర్థిస్తున్నాను." అని విజ్ఞప్తి చేశారు.

## సంపద సృష్టి, పెట్టుబడుల ఆకర్షణలో చంద్రబాబు, జగన్‌కు పోలిక ఎక్కడ?

●చంద్రబాబు అంటే పారిశ్రామిక ప్రగతికి బ్రాండ్ అంబాసిడర్

●పల్నాడులో పరిశ్రమలు పెట్టాలని అసెంబ్లీ వేదికగా సీఎంకు చీఫ్ విప్ జీవీ విజ్ఞప్తి



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో సంపద సృష్టి, పెట్టుబడులు, పరిశ్రమల ఆకర్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధ్యక్షుడు జగన్ పోలికే లేదని ధ్వజమెత్తారు వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. 2014-19 మధ్య చంద్రబాబు చేసిన అభివృద్ధి, 2019-24 మధ్య జగన్ చేసిన అరాచకాలే అందుకు నిదర్శనమన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు సైబరాబాద్‌ను నిర్మిస్తే 30లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని, హైదారాబాద్‌ను దేశ పటంలోనే ముందు వరసలో నిలిచేలా చేశారన్నారు. కానీ దోపిడీ వేధింపుల తప్ప మరేం పట్టని జగన్ రాష్ట్రంలో ఉన్న అమర్‌రాజా, లూలూ వంటి సంస్థల్ని తరిమేసి ఉన్న ఉద్యోగాలు లేకుండా చేశారని మండిపడ్డారు. అందుకే ప్రజలంతా చంద్రబాబును మంచి బ్రాండ్ అంబాసిడర్ అనుకుంటూ ఉంటే జగన్‌ను దోపిడీ, పరిశ్రమలను వెళ్లగొట్టడానికి బ్రాండ్ అంబాసిడర్‌గా చూస్తారని చురకలు వేశారు. శుక్రవారం శాసనసభలో పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై చర్చ సందర్భంగా ఈ మేరకు మాట్లాడారు. ఏ రాష్ట్రమైన నెంబర్-1గా అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు రావాలని, తద్వారా ఉద్యోగాలు, పరిశ్రమల ఆదాయాల నుంచి పన్నుల రూపంలో తిరిగి ప్రభుత్వానికి రాబడి వస్తుందన్నారు. అలా సంపదసృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే అలానే సైబరాబాద్‌ను నిర్మించి 30లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఈ రోజు హైదరాబాద్ ఆ ఫలితాలు అందుకుంటోందని, దక్షిణ భారతంలోనే హైదరాబాద్ నుంచి ఎక్కువమంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారని, దానికి కారణం చంద్రబాబు విజన్, వేసిన పునాదేనని పేర్కొన్నారు. అలానే లోకేష్ యువగళం పాదయాత్రలో యువత కష్టాలు, వారి సమస్యలు విని అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. 15నెలల కాలంలోనే రూ.10లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారు. తద్వారా 9లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. ఈ అయిదేళ్ల లో 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పించడం, వారి ఆర్థిక ప్రగతిని మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. చంద్రబాబు అంటే పారిశ్రామిక ప్రగతికి బ్రాండ్ అంబాసిడర్ అయితే జగన్ ఉన్న పరిశ్రమల్ని తరిమి వేయడంలో బ్రాండ్ అంబాసిడర్ అని, సంపద లూటీలో కూడా జగనే బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అమర్‌రాజా బ్యాటరీ వంటివాళ్లను తరిమేస్తే తెలంగాణ పది లక్షల ఉద్యోగాలు తరలిపోయాయి. రాయలసీమలో ఉపాధికి గండికొట్టారు. పీపీఏలు రద్దు అంటూ పరిశ్రమలు రావాలంటే భయపడేలా చేశారని మండిపడ్డారు. లూలూ వంటి ఎన్నో సంస్థల్ని బెదిరించారని, లంచాల కోసం వేధించారన్నారు. జగన్ దోపిడీ విధానాల కారణంగా ఉన్నవి పారిపోయాయని, వచ్చే పరిశ్రమలు ఆగిపోయాయన్నారు. ఎంతసేపు వాళ్లకేంటని తప్ప, యువత, రాష్ట్రం గురించి ఆలోచించలేదన్నారు. వారిని రోడ్డున పడేసి తీరని ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు వచ్చిన తర్వాత పరిస్థితి మార్చుతున్నారని, నమ్మకం కలిగిస్తూ పరిశ్రమల్ని తిరిగి తీసుకుని వస్తున్నారన్నారు. జగన్ ఏటా డీఎస్సీ అని అయిదేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన స్వల్ప వ్యవధిలోనే మంత్రి లోకేష్ మెగా డీఎస్సీ నిర్వహించి 16వేల 37మందికి ఉపాధ్యాయ పోస్టింగ్‌లు ఇవ్వడం ఒక చరిత్ర అన్నారు.

## గత ప్రభుత్వం కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు

● ఏపీ ఐటీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ మండిపాటు



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ ఏర్పడిన నాటి నుంచి ఎన్నో పరిశ్రమల ఏర్పాటుకు తగిన కృషి చేసిందని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం వర్చువల్‌గా నిర్వహించిన బోర్డు మీటింగ్‌లో చైర్మన్ దేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం ఏపీఐడీసీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. నిర్వీర్యం అయిపోయిన కార్పొరేషన్‌ను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రతిఒక్కరూ తగిన కృషి చేయాలని బోర్డు డైరెక్టర్లకు చైర్మన్ ప్రభాకర్ సూచించారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమల ఏర్పాటుతోనే నిరుద్యోగ యువత ఉపాధి లభిస్తుందని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనేక మంది పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముకత చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను కూటమి ప్రభుత్వం భారీ రాయితీలను ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం జరుగుతుందన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో మెరుగుపడిన ప్రజల ఆర్థిక పరిస్థితి : కొమ్మాలపాటి



నరసరావుపేట (చైతన్యరథం): రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిన విధంగానే జీఎస్టీ తగ్గింపుతో ప్రజల తలసరి ఆదాయం మెరుగుపడుతుందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో పట్టణంలో శుక్రవారం పలు కిరాణా, మెడికల్, ఎలక్ట్రానిక్ పలు దుకాణాలను సందర్శించి వ్యాపారస్తులు, వినియోగదారులతో కొమ్మలపాటి మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... దేశంలో విప్లవాత్మమైన మార్పులతో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి జీఎస్టీని తగ్గించారని, దీని వలన సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని కొమ్మాలపాటి చెప్పారు. ఒక్కొక్క కుటుంబానికి నెలకి మూడు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు లబ్ది చేకూరుతుందన్నారు. తగ్గించిన జీఎస్టీ అమలకు వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. దీపం పథకంలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తిలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ఇప్పటికే ప్రజలు పొదుపు చేసుకుంటున్నారన్నారు. మరింతగా ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చేందుకు జీఎస్టీ తగ్గింపు దోహదపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఉండడం వలన భారత దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే ఐదోవ స్థానంలో నిలపడం అభినందనీయమన్నారు.

## 22 ఏ (1) సీ సమస్య పరిష్కారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

● జీరో అవర్లో సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన మాజీమంత్రి ప్రత్తిపాటి



అమరావతి (చైతన్యరథం): 22 ఏ (1) సీ నిబంధన వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలమంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చిలకలూరిపేట పట్టణంలో ఇళ్లు నిర్మించుకున్న స్థానికులు ఈ సమస్యవల్ల ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో జరిగిన జీరో అవర్లో ఆయన ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 22 ఏ (1) సీ పరిష్కారంతో ప్రజలు ఏళ్లుగా పడుతున్న ఇబ్బందులు తొలగుతాయి. సమస్య పరిష్కారానికి గతంలో ముఖ్యమంత్రి దేవాదాయ, న్యాయ, రెవెన్యూశాఖ మంత్రులతో ఒక సబ్ కమిటీ వేశారని, కానీ సమస్య పరిష్కారం ఇంకా కొలిక్కి రాలేదని ప్రత్తిపాటి తెలిపారు. కమిటీ విచారణ ఏ దశలో ఉందో.. సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందో.. ప్రజల ఇబ్బందులు ఎప్పటికి పరిష్కారమవుతాయో వారికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. సమస్య 22 (ఏ) కు, ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించింది కాదని. సర్వీస్ ఈనాం భూములదని ప్రత్తిపాటి చెప్పారు. 22 ఏ (1) సీ సమస్య ప్రభుత్వం సకాలంలో పరిష్కరించుకుంటే ప్రజలు తీవ్రఆందోళనతో నిరసన వ్యక్తం చేసే అవకాశముందని మాజీమంత్రి అభిప్రాయపడ్డారు. చిలకలూరిపేట పట్టణంలో నివసించే ప్రజల్లో సగానికిపైగా ఈ సమస్య ఎదుర్కొంటున్నారని, భూముల్లో నివాసముంటూ కూడా సంతోషంగా లేరని, ఎప్పుడు ఏమవుతుందోననే ఆందోళనలో ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. సమస్య ఎప్పటికి పరిష్కారమవుతుందో తెలియచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

## మెగా డీఎస్సీ ఒక మైలురాయిగా నిలిచిపోతుంది



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యారంగం చరిత్రలో మెగా డీఎస్సీ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి వల్ల వేలాది కుటుంబాలకు వెలుగులు నింపారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్ వ్యాఖ్యానించారు. 150 రోజుల్లో 150కుపైగా కేసులు ఎదుర్కొంటూనే పారదర్శకంగా, విజయవంతంగా మెగా డీఎస్సీ నిర్వహించడం కూటమి ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. 16 వేల పోస్టులను ఒకే సారి భర్తీ చేయడం మరో చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. "డీఎస్సీ అంటే సిబిఎన్ - సిబిఎన్ అంటే డీఎస్సీ" అని అన్నారు. ఇప్పటివరకు 14 సార్లు డీఎస్సీలు నిర్వహించి 2 లక్షలకుపైగా ఉపాధ్యాయ ఉద్యోగాలను కల్పించిన ఘనత అప్పటి తెలుగుదేశం ప్రభుత్వానిది, ఇప్పటి కూటమి ప్రభుత్వానిది అని గుర్తుచేశారు. విద్య రంగాన్ని రాజకీయాలకు అతీతంగా ఉంచి, నైతిక విలువలు, లింగ సమానత్వం, రాజ్యాంగం వంటి పాఠాలను ప్రవేశపెట్టిన తీరు నారా లోకేష్ దూరదృష్టిని చాటుతుందని అభినందించారు.

# విజయవాడ ఉత్సవ్‌పై సీఎం చంద్రబాబు ప్రశంసలు

**●ముఖ్యమంత్రికి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఉత్సవ్ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అసెంబ్లీలో ప్రశంసలు కురిపించారు. "మొన్నటి వరకు రాష్ట్రంలో ఫెస్టివల్ అనే మాట కూడా లేకుండా ఉండేది. కానీ ఇప్పుడు ప్రతి పండుగను ఘనంగా నిర్వహించే పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా విజయవాడలో జరుగుతున్న దసరా ఉత్సవాలు దేశవ్యాప్తంగా శోభయమానంగా మారాయి. దసరా అంటే ఇంతవరకు కలకత్తా, మైసూర్ గుర్తుకొచ్చేవి. ఇకపై జాతీయ స్థాయిలో విజయవాడ ఉత్సవ్ ఆధ్యాత్మిక, సాంస్కృతిక, వినోదం కలగలిపిన కార్యక్రమాలతో ముందుకు పోతుంది. విజయవాడలో ఉత్సవ్ కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా జరుగుతున్నాయి. నిర్వాహకులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి చేసిన ఈ ప్రశంసలకు స్పందిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో చేసిన అభినందనల ప్రసంగం విజయవాడ ప్రజలకు, నిర్వాహకులకు మరింత ఉత్సాహాన్ని కలిగించాయి. విజయవాడ ఉత్సవ్ ను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో సీఎం చూపుతున్న ప్రోత్సాహం ఎంతో ప్రేరణాత్మకం. ముఖ్యమంత్రికి మనఃపూర్వక కృతజ్ఞతలు" అన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి వ్యాఖ్యలను స్వాగతించారు. విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ, "సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా విజయవాడను ముందుకు తీసుకెళ్లే ఉత్సవాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రోత్సాహం గర్వకారణం" అన్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, "ప్రజల్లో ఆనందం నింపే ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యం ప్రత్యేకమైంది" అని పేర్కొన్నారు. అంతేకాక, విజయవాడ భవానీపురం పున్నమి ఘాట్ ఉత్సవ్ వేదికపై నుంచి ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, సుజనా చౌదరి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి ప్రసంశలను స్వాగతిస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, నిర్వాహకులను అభినందించారు. విజయవాడ ఉత్సవ్ విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నుంచి వచ్చిన ఈ ప్రశంసలు నిర్వాహకులకు మరింత ఉత్సాహాన్ని నింపాయి.

# బంగాళాఖాతంలో బపడుతున్న తీవ్ర అల్పపీడనం

**●ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ - పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన!**



బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బలపడుతుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఈ అల్పపీడనం కొన్ని గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అది రేపు (శనివారం) ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశముందని అంచనా వేశారు. దీని ప్రభావంతో 5 రోజులపాటు మోస్తరు వర్షాల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం, విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రాలు తెలిపాయి. రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, ప.గో., కోనసీమ, కర్నూలు ఎల్లో అలెర్ట్ ఇచ్చారు.

ఇదిలా ఉండగా ఇవాళ నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఐ సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. కృష్ణపట్నం మినహా మిగతా ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

**దూసుకొస్తున్న వాయుగుండం:** వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతుండగా, మరోవైపు తూర్పుమధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ, నేడు వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే 5 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.

శనివారం వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం తదితర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో 89.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

**శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం:** శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టులో 2,80,903 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 3,61,401 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,026 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పది స్పిల్ వే గేట్లను 10 అడుగులు ఎత్తి 2,66,060 క్యూసెక్కులు నాగార్జునసాగర్?కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.80 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.91 టీఎంసీలుగా కొనసాగుతోంది.

# తిరుమల లడ్డూ కల్తీ కేసు - హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే

తిరుమల (చైతన్యరథం): వైసీపీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో ఈ వ్యవహారం మళ్లీ చర్చనీయాంశమైంది. తిరుమల లడ్డూ కల్తీ కేసులో వైవీ సుబ్బారెడ్డి, చిన్నప్పన్నకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కాగా గతంలో సీజేఐ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం చిన్నప్పన్నకు నోటీసులు జారీ చేసింది. దీంతో సిట్‌లో సుప్రీంకోర్టు చెప్పినవాళ్లను కాకుండా మరొకరిని తీసుకున్నారంటూ చిన్నప్పన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిట్‌లో లేని వ్యక్తి విచారణకు రావాలంటున్నారని హైకోర్టులో చిన్నప్పన్న పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులు: ఈ ఏడాది జులై 10న హైకోర్టు సింగిల్ జడ్జి చిన్నప్పన్న పిటిషన్‌పై తీర్పు ఇచ్చింది. సీబీఐ ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ అధికారి ఉండాలని హైకోర్టు గుర్తు చేసింది. కానీ, సీబీఐ డైరెక్టర్ ఆదేశాలతో జె వెంకటరావు అనే అధికారి, అధికారికంగాలో లేకపోయినా విచారణలో కీలకపాత్ర పోషించారని హైకోర్టు అభిప్రాయపడింది. దీంతో సీబీఐ డైరెక్టర్ సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని హైకోర్టు వ్యాఖ్యానించింది.

# స్వర్ణముఖిపై బ్రిడ్జిల నిర్మాణానికి రూ.80 కోట్లు మంజూరు చేయండి

**●అసెంబ్లీలో ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్ విజ్ఞప్తి**



చంద్రగిరి (చైతన్యరథం): తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గంలోని స్వర్ణముఖి నదిపై నాలుగు బ్రిడ్జిల నిర్మాణానికి రూ.80 కోట్లు నిధులు మంజూరు చేయాలని శాసనసభలు ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) శుక్రవారం అమరావతిలో జరిగిన శాసనసభ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుని కోరారు. తిరుపతి రూరల్ మండల పరిధిలో స్వర్ణముఖి నదిపై చిగురువాడ, తనపల్లి, తిరుచానూరు, అప్పలాయగుంట ప్రాంతాలలోని బ్రిడ్జిలు 2021వ సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయాయని, దీంతో తాత్కాలిక రోడ్డుపై ప్రజలు, శ్రీవారి భక్తులు రాకపోకలు సాగిస్తున్నారని సభలో మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నాలుగు ప్రాంతాలలో స్వర్ణముఖి నదిపై బ్రిడ్జిలు నిర్మిస్తే వివిధ ప్రాంతాల నుండి తిరుమల, తిరుపతి, తిరుచానూరు దేవాలయాలకు దైవ దర్శనాల కోసం వచ్చే శ్రీవారి భక్తులకు, మూడు నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అడిగిన విజ్ఞప్తికి రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి స్పందిస్తూ తిరుపతి పట్టణానికి అనుసంధానంగా ఉన్న ఈ నాలుగు బ్రిడ్జిలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ బ్రిడ్జిలు నిర్మాణం పూర్తయితే తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తిరుపతికి వచ్చే శ్రీవారి భక్తులకు, తిరుపతి నుండి అప్పలాయగుంట, నారాయణవనం, రాయల చెరువు ప్రాంతాలకు వెళ్లే భక్తులకు, పర్యాటకులకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. దీనిపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఎమ్మెల్యే పులివర్తి వెంకటమణి ప్రసాద్(నాని) కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవాడ ఉత్సవ్ దేశానికి ఆదర్శం..

**●దుర్గాపురం సంగీత కళాశాలలో ఘనంగా ఐదో రోజు వేడుకలు..**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ దుర్గాపురం సంగీత కళాశాలలో శుక్రవారం రాత్రి జరిగిన విజయవాడ ఉత్సవ్ వేదికపై ఎంపీ కేశినేని శివనాథ్ సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ కేవలం ఒక సాంస్కృతిక వేడుక కాదని, ఇది విజయవాడ ప్రజల ఐక్యతకు, మన తెలుగు సంస్కృతికి అద్దం పట్టే జాతీయ స్థాయి వేదికగా నిలుస్తోందని వివరించారు. ఎంపీ కేశినేని మాట్లాడుతూ.. "ఒక పట్టణం తన చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని ఎంత గొప్పగా నిలబెట్టుకోగలదో విజయవాడ చూపిస్తోంది. ప్రతి వేదికపై సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రజా కళలు, ఆధునిక వినోదం – అన్నీ కలిసిపోతున్న ఈ ఉత్సవ్ అందరినీ ఆకట్టుకుంటోంది. దీనికి వెనుక ఉన్న నిర్వాహకుల కృషి, కళాకారుల ప్రదర్శనలు నిజంగా అభినందనీయం" అని అన్నారు.

**ప్రజలే అసలు బలం..**

"విజయవాడ ఉత్సవ్ ఇంతటి విజయవంతం కావడానికి కారణం ఒక్కటే – ప్రజల భాగస్వామ్యం. కుటుంబ సమేతంగా, పెద్ద ఎత్తున హాజరై ప్రతి రోజు వేదికలను సందడిగా మార్చుతున్న ప్రజలు ఈ ఉత్సవ్‌కి అసలైన శక్తి" అని ఎంపీ కేశినేని విశదీకరించారు. అలాగే ఈ ఉత్సవాల్లో పాల్గొంటున్న చిన్న పిల్లలు, యువత, మహిళలు అందరూ తమ ప్రతిభను ప్రదర్శించడం విశేషమని, వారు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రతిభ చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**జాతీయ స్థాయిలో గుర్తింపు లక్ష్యం..**

ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.. "విజయవాడ ఉత్సవ్ ని మైసూరు దసరా, కోల్‌కతా దుర్గాపూజ లాంటి జాతీయ స్థాయి పండుగల సరసన నిలబెట్టడమే లక్ష్యం. రాబోయే సంవత్సరాల్లో ఇక్కడ జరిగే ఉత్సవాల్లో అంతర్జాతీయ కళాకారులు కూడా పాల్గొని విజయవాడను ప్రపంచ సాంస్కృతిక పటంలో నిలబెట్టేలా చొరవ చూపుతున్నామని అన్నారు.

**ప్రభుత్వం సహకారం మరువలేనిది..**

"ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉత్సవానికి ఇచ్చిన మద్దతు విశేషం. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు – అందరి సమన్వయంతో ఈ ఉత్సవ్ జాతీయ స్థాయిలో వెలుగొందుతోంది. ఇలాగే సమిష్టి కృషి కొనసాగితే విజయవాడ ఉత్సవ్ రాబోయే తరాలకూ గర్వకారణమవుతుంది" అని ఎంపీ కేశినేని పేర్కొన్నారు. అలాగే భవానీపురం పున్నమి ఘాట్ నుంచి దుర్గాపురం సంగీత కళాశాల వరకు ప్రతి వేదికను సందర్శించినప్పుడు ప్రజల ఉత్సాహం ఉత్సవం విజయవంతనికి కారణం తెలిపారు.

**సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత..**

ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.. "పాశ్చాత్య ప్రభావం పెరుగుతున్న ఈ కాలంలో మనం మన సంప్రదాయాలను, ఆచారాలను పరిరక్షించుకోవాలి. విజయవాడ ఉత్సవ్ అలాంటి అవకాశాన్ని అందిస్తోంది. ఇది కేవలం వినోదం కాదు – మన సంస్కృతిని గుర్తుచేసే ఆధ్యాత్మిక కేంద్రం" అని అన్నారు. రాబోయే రోజుల్లో విజయవాడ ఉత్సవ్‌లో జరిగే దసరా కార్నివాల్, సాంస్కృతిక ర్యాలీలు, గిన్నిస్ రికార్డు స్థాయి కార్యక్రమాలకు ప్రజలు మరింతగా హాజరై విజయవాడ ప్రతిష్టను పెంచాలని పిలుపునిచ్చారు.

# కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు విజయవంతంపై మంత్రి అచ్చెన్న హర్షం



టెక్కలి (చైతన్యరథం): కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ముఖ్యంగా రేయింబవళ్లు శ్రమించిన యంత్రాంగానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి పదిరోజులుగా ఏర్పాట్లలో తలమునకలయిన అధికార, అనధికార వర్గాల కృషి అలాగే పారిశుధ్య సిబ్బంది అంకిత భావం మరువలేనిదని అన్నారు. సచివాలయంలో ఉంటూ తాను నిర్దేశం ఇచ్చిన ప్రతి మాటనూ పాటించి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అమ్మవారి భక్తులకు ఏ ఆటంకం రాకుండా దివ్య దర్శనం అయ్యేందుకు ఎక్కడా అసౌకర్యానికి తావులేకుండా కృషి చేసిన పోలీసు సిబ్బంది సేవలు స్మరణీయం అని కొనియాడారు. అలానే ఆర్టీసీ సిబ్బంది సేవలు, ఉత్సవాలలో వలంటీర్ల సేవలు ఎంతో బాగున్నాయని, వందేళ్ల ఉత్సవానికి వన్నె తెచ్చే విధంగా కళా బృందాలు ఎంతగానో కృషి చేశాయని, శోభాయాత్రతో ఉత్తరాంధ్రుల సంస్కృతిని చాటి చెప్పారని అన్నారు. ఉత్సవాలను మరిచిపోలేని విధంగా తీర్చిదిద్దిన ప్రతి ఒక్కరికీ తన తరపున అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలకు వన్నె తెచ్చారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి అంతా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కోటబొమ్మాళి అమ్మవారి దీవెనలు జిల్లా ప్రజలపై ఉండాలని మరొక్కసారి ఆకాంక్షించారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**●డీపీఆర్ కూడా ఇచ్చాం.. వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే**



అనంతపురం(చైతన్యరథం): అనంతపురం నగరంలోని దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి అసెంబ్లీ వేదికగా ప్రజావాణిని వినిపించారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ... నగరంలో 50డివిజన్లు, నాలుగు పంచాయితీలు ఉన్నాయన్నారు. ఇప్పటికే నగరంలో జనాభా 5లక్షలు దాటిందని.. డ్రైనేజీ సమస్య కూడా పెరుగుతోందన్నారు. అందుకే దీనికి శాశ్వత పరిష్కారం కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చాలా అవసరం అన్నారు. 2024 ఎన్నికల ముందుకు హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. గత ఏడాది అక్టోబర్ 17న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు, డిసెంబర్ 30న ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి సమస్యను వివరించి వినతి పత్రం అందజేసినట్టు చెప్పారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డీపీఆర్ కూడా ఇచ్చినట్టు వివరించారు. కావున వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ఆమోదం తెలిపి.. పనులు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాయణలను విజ్ఞప్తి చేశారు.

# నుడాలో ముందస్తు దసరా వేడుకలు... హాజరైన ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



నెల్లూరు (చైతన్యరథం) : హిందువులకు అంత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటి అని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. నుడా కార్యాలయంలో ముందస్తు దసరా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నుడా అధికారులకు కోటంరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కోరూపంలో అలంకరించి పూజిస్తారని.. మహిళలు శక్తి స్వరూపిణులు అని అయన అన్నారు. నుడాలో ఉండే మహిళా ఉద్యోగులు కార్యాలయానికి విజయవంతంగా నడపాలన్నారు. జిల్లా ప్రజలకు నుడా ద్వారా మెరుగైన పాలన అందించేందుకు అందరూ కష్టపడి పని చెయ్యాలన్నారు. ఈ విజయదశమి రాష్ట్రంలో నూతన వెలుగులు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో... యువనేత మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ఈ ముందస్తు దసరా వేడుకలలో పెంచల్ రెడ్డి, పిఓ హిమబిందు, కాలేశ, ఏవోరాజు, ఈఈ చంద్రయ్య, మనోహర్, కుముదిని, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**●జీఎస్టీ 2.0తో ప్రజలకు, వ్యాపారులకు మేలు : బొడ్డు వెంకటరమణ**



రాజానగరం (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని ఆర్‌యుడీఏ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. జీఎస్టీ 2.0తో అన్నింటా రేట్లు తగ్గి సామాన్య ప్రజలకు ఊరట దక్కుతోందని చెప్పారు. కోరుకొండలో జీఎస్టీ 2.0 కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. దీనిద్వారా ప్రజల పొదుపు పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ.. నేడు 2 స్లాబులకు తీసుకురావడం గొప్ప విషయమన్నారు.

# రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పరిటాల సునీత విన్నపాలు

**●డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని, నిమ్మల రామానాయుడుకు లేఖలు**

**●సానుకూలంగా స్పందించిన మంత్రులు, నిధుల విడుదలకు సుముఖత**



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి పలువురు మంత్రులను ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఆలయాల పరిధిలో ఉన్న భూమి వినియోగంకి సంబంధించిన వినతిపత్రం అందజేశారు. రాప్తాడు మండలం భోగినేపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయానికి 66లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో గ్రామ పెద్దలంతా కలిసి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాప్తాడు మండల కేంద్రం సమీపంలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న శ్రీ పండమేరు వెంకటరమణస్వామి దేవాలయానికి ఒక కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామ పెద్దలు మంత్రి ఆనని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మతో కలసి రాప్తాడు నియోజకవర్గ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోయపాటి సుధాకర్ నాయుడు, ఇతర పెద్దలు మంత్రిని ఘనంగా సన్మానించారు. మరోవైపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలవాలని ప్రయత్నించగా.. వారు అందుబాటులో లేకపోవడంతో లేఖలు పంపారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 18 పనులకు 25.55 కోట్ల రూపాయలు కావాలని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు జనసేన ఎమ్మెల్యే ద్వారా లేఖ అందజేశారు. హరియాన్ చెరువు మీదుగా సి.కే.పల్లి నుండి పోలేపల్లి వరకు, డీఎన్ రోడ్డు నుంచి చందమూర్ వరకు, డిఎన్ రోడ్డు నుండి బసినేపల్లి వరకు, కే.డి.రోడ్డు నుండి బసంపల్లి వరకు, ఎన్.హెచ్-44 నుండి గంతిమర్రి వయా పెనుబోలు మరియు కలికివాండ్లపల్లి వరకు, కనగానపల్లి మండలం శివపురం కొట్టాలకు అప్రోచ్ రోడ్డు, ముత్తవకుంట్ల నుంచి బోయవాండ్ల కొట్టాల వరకు, కనగానపల్లి మండలం ధర్మవరం-కళ్యాణదుర్గం రోడ్డు నుంచి ఎలక్కుంట్ల మీదుగా బద్దలాపురం వెళ్లే రహదారికి, కనగానపల్లి మండలం ఎలక్కుంట్ల నుంచి నెమలివరం రోడ్, అనంతపురం - బళ్లారి రోడ్డు నుంచి ద్వారకా విల్లాల మీదుగా అనంతపురం - కళ్యాణదుర్గం రోడ్డు, కందుకూరు నుండి జంగాలపల్లి మీదుగా ఎన్‌హెచ్ 44 వరకు, ఆత్మకూరు నుండి నసికొట్టాల రోడ్డు, కుర్లపల్లి గ్రామానికి బీటీ రోడ్డు, రంగంపేట ప్రధాన రహదారి నుంచి రంగంపేట గ్రామానికి అప్రోచ్ రోడ్డు, వరిమడుగు నుంచి పాలచెర్ల వరకు బిటి సర్ఫేస్ రోడ్డు, రాప్తాడు నుంచి గంగులకుంట వరకు బిటి రోడ్డు, హంపాపురం నుండి కందుకూరు - చిగిచెర్ల రోడ్డు వరకు బిటి సర్ఫేస్ రోడ్డు, ప్రసన్నాయిపల్లి పంచాయతీ కళాకారుల కాలనీలో సిసి రోడ్డు వంటివి ప్రధానంగా ఉన్నాయి. వీటి అంచనాలకు సంబంధించినవి కూడా లేఖ ద్వారా పూర్తి వివరాలు అందజేశారు. మరోవైపు గత ఆగస్టు నెలలో ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని కలిసి రాప్తాడు నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి 20కోట్లతో ప్రతిపాదనలు ఇచ్చారు. ఆయన అమరావతికి వచ్చిన నేపథ్యంలో తిరిగి ఇదే అంశంపై కలవాలని ప్రయత్నించారు. కానీ సమయాభావం వలన కలవలేకపోవడంతో లేఖ పంపారు. WDC PMKSY 3.0 పథకం కింద నూతన వాటర్ షెడ్ ప్రాజెక్టుల కొరకు ప్రతిపాదనలు చేశారు. భూగర్భ జలాల పెంపొందించడానికి, వర్షాభావాన్ని తగ్గించడానికి నూతన వాటర్ షెడ్ ప్రాజెక్టులను మంజూరు చేయమని విజ్ఞప్తి చేశారు.

# ఎస్కే యూనివర్సిటీ బోధన సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): రాయలసీమలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో గతంలో మాజీ వైస్ ఛాన్సలర్ ఆధ్వర్యంలో ఈసీ అనుమతి లేకుండా ఎలాంటి నిబంధనలు పాటించకుండా 21 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించింది ఇది వాస్తవమేనా? ఈఈ పోస్టుల అక్రమ నియమకాలపై అవకతవకలపై గత ప్రభుత్వంలో వేసిన జస్టిస్ హనుమంతు కమిటీ ఈ నియమకాలు చెల్లవని ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలు వాస్తవమేనా? వీటిపై పూర్తి సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రత్యేకంగా కోరారు. విజయవాడలోని శాసనసభ సమావేశాల సందర్భంగా శు క్రవారం ఎస్కే యూనివర్సిటీలో గతంలో జరిగిన తప్పిదాలపై, మరియు పోస్టుల భర్తీ, విద్యార్థులు, బోధన సిబ్బంది సమస్యలపై పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో జరిగిన 21 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చెల్లవని జస్టిస్ హనుమంతు కమిటీ నివేదికలు ఇచ్చినప్పటికీ ఈ పోస్టులను తిరిగి ఎలా రెగ్యులర్ చేశారో మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 2019- 2024 మధ్యకాలంలో ఎలాంటి నియమా నిబంధనలు పాటించకుండా ఇదే యూనివర్సిటీలో కొందరికి అసిస్టెంట్ ప్రొఫెసర్లను అసోసియేట్ ప్రొఫెసర్లుగా, అసోసియేట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించారు. వీటిపై ప్రభుత్వం తగిన విచారణ జరపాలని కోరుతున్నాను. అలాగే వీటికి ఎలాంటి నియమా నిబంధనలు పాటించకుండా ఈసీ పర్మిషన్ లేకుండా ఇంటర్నల్ సర్కిల్ వేయించి ఇంటర్ యాక్షనల్ స్క్రూటినీ చేయకుండా పదోన్నతులు కల్పించింది వాస్తవమేనా? అలాగే అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమించాలి అంటే 90 పాయింట్లు కలిగి ఉండాలి. ప్రొఫెసర్‌కు 120 పాయింట్లు కలిగి ఉండాలి. వీటికి ఒక ఇంటర్నల్ కమిటీ ను విసి ఆధ్వర్యంలో నియమించి ఆ కమిటీ ద్వారా ఈ పోస్టుల్లో అర్హత కలిగిన వారికి సెలెక్ట్ చేసి ఆ తర్వాత వీరికి నియామక ఆర్డర్ ఇస్తారు. ఇవేవీ ఇందులో పాటించలేదనీ ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. ఏ నియామ నిబంధనలు ఏమీ పాటించకుండా ఈ పోస్టుల్లో ఏ విధంగా నియమించారో సమగ్ర వివరాలు వెల్లడించాలని ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రత్యేకంగా కోరారు. ఎస్కే యూనివర్సిటీలో సుమారు 230 బోధన పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో 45 పోస్టు మాత్రం భర్తీ చేశారని ఇంకా 1085 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం ఇస్తే తీసుకొచ్చారు ఈ పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారో తెలపాలని ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ మంత్రిని కోరారు.

# ఇక సెలవ్.. మిగ్-21కు వీడ్కోలు



భారత వాయుసేనకు కొన్ని దశాబ్దాలుగా వెన్నెముకలా ఉండి.. ఎన్నో యుద్ధాల్లో విజయాన్ని అందించిన మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలికారు. వాయుసేన చీఫ్ ఏపీ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం చండీగఢ్ వాయుసేన కేంద్రం వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. దీనికి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఐఏఎఫ్ సీనియర్ అధికారులు, మాజీలు హాజరయ్యారు. మిగ్-21 విమానం భారత్‌లో తొలిసారి అడుగు పెట్టింది కూడా చండీగఢ్ వాయుసేన కేంద్రంలోనే కావడం విశేషం. నాడు 'ఫస్ట్ సూపర్ సోనిక్స్ 'గా వ్యవహరించే 28వ స్క్వాడ్రన్‌కు వీటిని మొదటిసారి అప్పగించారు. వింగ్ కమాండర్ దిల్బాగ్ సింగ్ దీనికి నాయకత్వం వహించారు. ఆ తర్వాత ఆయన ఎయిర్ చీఫ్ మార్షల్ స్థాయికి ఎదిగారు.

ఇక మిగ్-21లు కూడా 63 ఏళ్లపాటు వాయుసేనకు సేవలు అందించాయి. ఇప్పుడు ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్వయంగా 23వ స్క్వాడ్రన్ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ కూడా అందులో భాగమయ్యారు. ఈ చివరి ప్రయాణానికి గుర్తుగా మిగ్‌లకు వాటర్ సెల్యూట్ చేశారు. తర్వాత వాటికి సంబంధించిన లాగబుక్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఎయిర్ చీఫ్ మార్షల్ అందజేశారు. మిగ్-21 శకానికి ముగింపుగా ఈ ప్రక్రియ చేపట్టారు. ప్రత్యేక స్మారక పోస్టల్ కవర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. "ఎన్నో యుద్ధాల్లో మిగ్ పరాక్రమం చిరస్మరణీయం. 1971 యుద్ధం, కార్గిల్ వార్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఇలా ప్రతి సైనిక చర్యలో అది భాగమైంది. పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలో ఢాకాలోని గవర్నర్ హౌస్ మిగ్ దాడిలో దెబ్బతింది. అది యుద్ధ ఫలితంపై ప్రభావం చూపింది. ప్రతి చరిత్రాత్మక మిషన్ తర్వాత ఈ యుద్ధ విమానం వల్ల దేశగౌరవం పెరుగుతూ వచ్చింది. ఈ దేశ పరాక్రమం, సైనికుల త్యాగాల సమాహారమే ఈ వీడ్కోలు కార్యక్రమం. ఈ జెట్.. భారత్-రష్యా సంబంధాలకు బలమైన నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు.

# లద్దాఖ్ అల్లర్లు.. వాంగ్‌చుక్ అరెస్ట్



లద్దాఖ్‌లోని లేహ్ నగరంలో చోటు చేసుకున్న అల్లర్లకు కారకుడిగా భావిస్తున్న పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్ చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం వాంగుచుక్ ప్రకటనలతోనే లేహ్‌లో హింసాత్మక ఘటనలు జరిగాయని కేంద్రం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనల్లో నలుగురు మృతి చెందగా, సుమారు 90 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే అతడిని పోలీసులు అరెస్టు చేశారు. లద్దాఖ్‌లో కొంతకాలంగా రాష్ట్ర హోదా కోసం జరుగుతున్న ఆందోళనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనను అక్కడి ప్రజలు మూడేళ్లుగా నిరసిస్తున్నారు. తమ భూమి, సంస్కృతి, వనరుల పరిరక్షణ కోసం రాజ్యాంగ భద్రత ఉండాలని కోరుతున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర హోదా కోసం పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగుక్ రెండువారాలుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద చేర్చి ప్రత్యేక రక్షణలు కల్పించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కొద్ది రోజులుగా ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. దీంతో ఈ పరిస్థితికి వాంగుచుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమని హోంమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అ తరువాత 24 గంటలు తిరగకముందే ఆయనకు చెందిన స్వచ్ఛంద సంస్థ 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూమెంట్ ఆఫ్ లద్దాఖ్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆ సంస్థ పనితీరులో తీవ్రమైన ఆర్థిక అక్రమాలు, విదేశీ నిధుల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘన వంటి కారణాలతో లైసెన్స్‌ను రద్దు చేసింది. కాగా హోంమంత్రిత్వ శాఖ లద్దాఖ్ ఆందోళనకు మూలకారణంగా తన పేరు ప్రస్తావించడాన్ని గురువారం వాంగుచుక్ తప్పుబట్టారు. అసలు సమస్యను పక్కన పెట్టిన తనను బలిపశువును చేశారని ఆరోపించారు. ఇది ఎంతమాత్రం తెలివైన నిర్ణయం కాదన్నారు.

ఈ విషయంపై వివరణ ఇచ్చేందుకు షెడ్యూల్ ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు వాంగ్‌చుక్ మీడియా సమావేశంలో మాట్లాడాల్సి ఉండగా, దానికి ముందే ఆయనను అరెస్టు చేయడం గమనార్హం. లద్దాఖ్ పర్యావరణ కార్యకర్త అయిన వాంగ్‌చుక్ 2018లో రామన్ మెగసెసే అవార్డును అందుకున్నారు.

# చాలా దేశాల్లో శ్రామికశక్తి కొరత

**- విదేశాంగమంత్రి జై శంకర్**



ప్రపంచ దేశాలకు గ్లోబల్ వర్క్ ఫోర్స్ అవసరం ఉందని.. దానినుంచి అవి తప్పించుకోలేవని భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ వ్యాఖ్యానించారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్ మేరకు శ్రామికశక్తిని సమకూర్చుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. న్యూయార్క్ నగరంలో అబ్జర్వర్ రీసెర్చి ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ టెక్నాలజీ.. అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్లోబల్ వర్క్ ఫోర్స్ రాజకీయంగా చర్చనీయాంశం. కానీ, దానికి ప్రత్యామ్నాయం లేదు. ఆయా దేశాల్లో భారీ డిమాండ్‌కు తగ్గట్లుగా అక్కడి జనాభాను లేదు. అందుకే చాలాచోట్ల డిమాండ్‌కు తగినంత శ్రామికశక్తి లేదు. ఇది వాస్తవం. దానినుంచి ఆ దేశాలు తప్పించుకోలేరు. అందుకే మనం మరింత సమర్థవంతమైన, సమకాలీన శ్రామిక శక్తిని సృష్టించాలి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలుగా దీనిని అభివర్ణించారు. ప్రపంచంలోని దేశాల మధ్య విభిన్నమైన వాణిజ్య ఒప్పందాలను మనం చూడబోతున్నాం. భౌతిక, డిజిటల్ కారణాలతో నేడు వాణిజ్యం చాలా సులభమైపోయింది. మెరుగైన రోడ్లు, షిప్పింగ్, ఎన్నడూ లేనంత సరళమైన వాణిజ్య విధానాలు ఉన్నాయని పేర్కొన్నారు.

## ఎన్నికల ముందు

# నవరాత్రి కానుక

**బీహార్ మహిళల ఖాతాల్లో రూ.10 వేలు**



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బీహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ.. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్ గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా మహిళల ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. ఢిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు.

రూ.7,500 కోట్లతో బీహార్లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి మోదీ మాట్లా డారు. ఈ నవరాత్రి సందర్భంగా బీహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ ప్రజల కోసం పని చేస్తున్నారన్నారు. మహిళలకు ఎంతో చేశామని, ప్రధాని సైతం మహిళల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఎన్నడూ మహిళలను పట్టించుకోలేదన్నారు. గత పాలకులు (లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి) వారి కుటుంబం గురించి మాత్రమే ఆలోచిస్తారు. మేం మాత్రం బీహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై విమర్శలు చేశారు.

**వీలయినంత త్వరలో..**

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం



భారత్, అమెరికా రెండు దేశాలకు ప్రయోజనకరంగా ఉండేలా సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు పేర్కొంది.

వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు తెలిపింది. కాగా భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికికి ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేస్తున్నవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.




## థాయ్‌లో మౌంట్ రష్మోర్

*నమూనాపై నియంతల సరసన ట్రంప్*

మౌంట్ రష్మోర్ తెలియని వారుండరు. రష్మోర్‌పై తన శిల్పం కూడా ఉండాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తహతహలాడటమూ తెలిసిందే. ఆయన కోరిక రియల్ రష్మోర్‌పై తీరకున్నా.. థాయిలాండ్‌లో ఏర్పాటు చేసిన నమూనా రష్మోర్‌లో మాత్రం తీరింది. కాకపోతే అమెరికా మాజీ లెజండరీ అధ్యక్షుల పక్కన ఆయన బొమ్మ రాలేదు. ప్రపంచవ్యాప్తంగా నిత్యం వార్తల్లో ఉండే నయా నియంతలుగా పేరున్న ప్రపంచ నాయకుల సరసన ట్రంప్ బొమ్మ ఉంది. ఇప్పుడు ఈ ఫొటో వైరల్‌గా మారింది. బ్యాంకాక్ నగరంలోని సీకాన్ స్క్వేర్ షాపింగ్‌మాల్‌లో మౌంట్ రష్మోర్ తరహా భారీ నమూనా ఏర్పాటుచేశారు. అయితే దీనిపై అమెరికా మాజీ అధ్యక్షుల బొమ్మలు లేవు. ప్రపంచంలో నియంతలుగా పేరున్న నేతల బొమ్మలున్నాయి. వారిలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత జిన్‌పింగ్, ఉత్తరకొరియా పాలకుడు కిమ్ జోంగ్ ఉన్ నమూనాలున్నాయి. వాటి పక్కనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బొమ్మను కూడా ఏర్పాటుచేశారు. 'సమ్‌వేర్ ఎల్స్ ది సిరీస్' అనే కార్యక్రమం సందర్భంగా దీనిని ఏర్పాటుచేశారు. సీకాన్ స్క్వేర్ షాపింగ్ మాల్లో అంతకుముందు గ్రేట్ వాల్ ఆఫ్ చైనా నమూనానూ ప్రదర్శించారు. మరోవైపు తాజాగా ఉంచిన ట్రంప్ నమూనాపై హోటల్ వివరణ ఇచ్చింది. దీనినుంచి ఎటువంటి రాజకీయ సందేశం ఇవ్వడం లేదని.. కేవలం చర్చకు ఆహ్వానించామని పేర్కొంది. అమెరికాలో ప్రముఖ నాయకుల ముఖాలను చెక్కిన మౌంట్ రష్మోర్'పై ఆయన కన్ను ఎప్పటినుంచో ఉంది. ఆ కొండపై నేషనల్ మెమోరియల్‌లో తన ముఖ శిల్పాన్ని చెక్కించాలని ఉబలాటపడుతున్నారు. తాజాగా ఆయన ఎక్స్ ఖాతాలో దీనికి సంబంధించిన ఏఐ వీడియో ఒక దానిని షేర్ చేశారు. అందులో అమెరికా మాజీ అధ్యక్షులు జార్జి వాషింగ్టన్,థామస్ జెఫర్సన్,రూస్వెల్ట్, అబ్రహం లింకన్ ముఖాలు పక్కనే ట్రంప్ తాను ఉన్నట్టు చూపించారు.

## రష్యాలో ఇంధన కొరత?

**ఉక్రెయిన్ దాడుల ఎఫెక్ట్‌తో ఎగుమతులపై నిషేధం**



ఉక్రెయిన్ డ్రోన్లు నిరంతరం ఇంధన సరఫరా వ్యవస్థలపై దాడులు చేయడంతో రష్యాలో చమురుకు కొరత ఏర్పడింది. దీంతో అన్నిరకాల చమురు ఎగుమతులను నిలిపివేయాలని క్రెమ్లిన్ ఆదేశించింది. ఈ నిషేధం సంవత్సరం చివరి వరకు అమల్లో ఉండనుంది. కీవ్ ఎండాకాలం మొత్తం రష్యా చమురు శుద్ధి కేంద్రాలు, పంపింగ్ కేంద్రాలు, ఇంధన సరఫరా రైళ్లను టార్గెట్ చేసింది. సాధారణంగా ఆ సీజన్‌లోనే ప్రజలు ఎక్కువగా ప్రయాణాలు చేస్తుంటారు. దీంతో ఇంధన డిమాండ్ విపరీతంగా ఉంటుంది. ఆ దేశంలో కొరత సృష్టించడమే లక్ష్యంగా ఉక్రెయిన్ దాడులు ప్లాన్ చేసింది. మరోవైపు రష్యా అధికారులు మాత్రం ఈ నిషేధానికి రవాణా వ్యవస్థల్లో కొరతను కారణంగా చెబుతున్నారు. పెట్రోల్, డీజిల్ మునుపటిలా సరఫరా చేస్తామని చెప్పారు. ఇంకోవైపు ఉక్రెయిన్ మాత్రం తాము రష్యాలోని పలు ఇంధన ఉత్పత్తి కేంద్రాలు, పంపింగ్ స్టేషన్లను ధ్వంసం చేసినట్లు చెబుతోంది. దక్షిణ రష్యాలో గ్యాజ్‌ప్రోమ్ నిర్వహిస్తున్న ఓ భారీ చమురు శుద్ధి కేంద్రాన్ని ఇటీవలే ఉక్రెయిన్ డ్రోన్లు ధ్వంసం చేశాయి. ఇంధన కొరతను ఎదుర్కొనేందుకు రష్యానుంచి ఎగుమతి అయ్యే పెట్రోల్లో మార్చిలో కొంత బ్యాన్ విధించింది. దానిని మళ్లీ జులైలో విస్తరించింది. తాజాగా గురువారం ఆ దేశ డిప్యూటీ పీఎం అలెగ్జాండర్ నొవాక్ ఈ నిషేధాన్ని మరోసారి పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ఇక డీజిల్లో కొంతమేరకు ఎగుమతిని కూడా ఆపినట్టు పేర్కొన్నారు. ఇక దేశంలోని చాలా ప్రాంతాల్లో వినియోగదారులకు డీజిల్, పెట్రోల్ నిర్దేశించినంతే ఇస్తున్నట్టు స్థానిక మీడియా పేర్కొంది. ఇక క్రిమియాలో సగం పెట్రోల్ పంపులు నిల్వలులేక మూతపడినట్టు వెల్లడించింది. చాలాచోట్ల వాహనాలు ఇంధనం కోసం బారులుతీరి ఉన్నాయి. ఇక ప్రపంచంలో డీజిల్ అత్యధికంగా ఉత్పత్తిచేసే దేశంగా రష్యా నిలిచింది. ఆ దేశ ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం దీనినుంచే లభిస్తోంది.

# పాక్ నోట ట్రంప్ పాట!

**భారత్‌తో కాల్పుల విరమణకు ట్రంప్ సాయం - పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కొత్త రాగం**



భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వాదనను భారత్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కొత్త రాగం అందుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడంలో ట్రంప్ సాయం చేశారని, తద్వారా దక్షిణాసియాలో భారీ విపత్తును నివారించారని ఓ ప్రకటనలో కొనియాడారు. "పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిం మునీర్‌తో కలిసి అధ్యక్షుడు ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించుకునే అంశాలతోపాటు గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం, ఉగ్రవాదం పైపోరులో సహకారంవంటి అంశాలపై చర్చించారు. తెగువ చూపించి పాక్-భారత్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి అధ్యక్షుడు ట్రంప్ సాయం చేయడంతోపాటు ముస్లిం దేశాధినేతలతో సంప్రదింపులు జరిపి గాజాలో సంక్షోభం ముగింపు, పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు కృషి చేశారు" అని తాజా ప్రకటనలో ట్రంప్‌పై పాకిస్థాన్ ప్రశంసలు కురిపించింది. ఈ సందర్భంగా తమ దేశంలో కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అమెరికాను ప్రధాని షరీఫ్ కోరినట్లు పేర్కొంది. అంతేకాకుండా వీలునుబట్టి పాకిస్థాన్‌లో పర్యటించాలని ఆహ్వానించినట్టు తెలిపింది. ఇదిలాఉంటే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ సైనికాధికారుల విజ్ఞప్తి మేరకే కాల్పుల విరమణకు అంగీకరించామని భారత్ పదే పదే స్పష్టం చేస్తోంది. ఇందులో మూడో దేశం జోక్యం లేదని ఉద్ఘాటిస్తోంది. ఇదే విషయంపై పలు వేదికలపై ట్రంప్ చేస్తున్న వాదనలనూ ఖండిస్తోంది. అయినప్పటికీ.. తాజాగా పాకిస్థాన్ కూడా ట్రంప్ వాదనను సమర్థిస్తూ మాట్లాడటం గమనార్హం.

# మీ ఫైటర్‌జెట్లు వస్తే కూల్చేస్తాం

*- రష్యాకు ఐరోపా దేశాలు హెచ్చరిక*




గగనతల సరిహద్దులను ఉల్లంఘిస్తే నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్టు రష్యాను ఐరోపా దేశాలు హెచ్చరించాయి. తాజాగా నాటో సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా మాస్కోలో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల దౌత్యవేత్తలు రష్యా మిగ్-31 ఫైటర్ జెట్ చొరబాట్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశం పూర్తిగా రహస్యంగా జరిగింది. దీని వివరాలు తెలిసిన ఓ అధికారి బ్లూమ్‌బెర్గ్ పత్రికకు వెల్లడించారు. రష్యా కమాండర్లు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే దీనిని రష్యా అధికారులు తిరస్కరించారు. తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదని.. నాటో పరీక్షించే చర్యలు కావని రష్యా అధికారులు వాదించారు. ఇక పోలెండ్ గగనతలంలోకి డ్రోన్లు చొరబడటంపై స్పందిస్తూ.. అది ఓ తప్పు కారణంగా చోటుచేసుకొందని వివరణ ఇచ్చారు. అయితే ఉక్రెయిన్ దాడికి ప్రతికారంగానే క్రిమియాలో తమ చర్యలున్నాయని వారు వెల్లడించారు. నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదని పేర్కొన్నారు. ఇక తాము ఐరోపా దేశాలతో పోరాడుతున్నట్లే భావిస్తున్నామన్నారు. ఈ సమావేశం జరిగినట్టు జర్మనీ అధికారులు ధ్రువీకరించారు. ఇక ఇటీవల క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ.. తమ యుద్ధవిమానాలు అంతర్జాతీయ నిబంధనలు పాటిస్తున్నాయని చెప్పారు. నాటోలోని తూర్పు ప్రాంత దేశాలు ఈ నెలలో పలుమార్లు రష్యా విమానాలు, డ్రోన్లు తమ గగనతలంలోకి వచ్చినట్లు వెల్లడించాయి. అవసరమైతే నాటో.. రష్యా విమానాలను కూల్చేయాలని ట్రంప్ కూడా ఇటీవల అభిప్రాయపడిన విషయం తెలిసిందే.

# వెస్ట్‌బ్యాంకు ఆక్రమణకు ఇజ్రాయెల్‌ను అనుమతించను

**స్పష్టం చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్**



వెస్ట్‌బ్యాంకుపై దూకుడును అనుమతించనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "వెస్ట్‌బ్యాంక్ ఆక్రమణకు ఇజ్రాయెల్‌ను నేను అనుమతించను. ఇప్పటివరకు చేసింది చాలు. ఇక ఆపాల్సిన సమయం ఆసన్నమైంది" అని వ్యాఖ్యానించారు. వెస్ట్‌బ్యాంక్ అంశంపై ట్రంప్ ఇటీవల కాలంలో తొలిసారి చేసిన వ్యాఖ్యలివి. ఇటీవల గాజాను ఇజ్రాయెల్ ఆక్రమించుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు న్యూయార్క్‌లో ఆ దేశ ప్రధాని నెతన్యాహు పర్యటనకు రంగం సిద్ధమైన వేళ ట్రంప్ వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. అయితే వీటిపై ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం స్పందించింది. తమ నాయకుడు స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత వీటిపై స్పందిస్తారని పేర్కొంది. ఈ వారం మొదట్లో కొందరు అరబ్ నేతలు ఐరాస వద్ద ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఇజ్రాయెల్ ఆక్రమణలకు పాల్పడితే ఎదురయ్యే తీవ్ర పరిణామాలు ట్రంప్‌నకు బాగా తెలుసని సౌదీ విదేశాంగ మంత్రి ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్ పేర్కొన్నారు. మరోవైపు పలు ప్రపంచ దేశాలు కూడా ఇజ్రాయెల్ ఆక్రమణను తప్పుపడుతున్నాయి. ఫ్రాన్స్, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, పోర్చుగల్ దేశాలు పాలస్తీనాకు గుర్తింపునిచ్చాయి.



**అమెరికా వర్సిటీలకూ**

# హెచ్-1బీ కష్టాలు

హెచ్-1బీ వీసా ఫీజును ట్రంప్ సర్కారు భారీగా పెంచడంతో అమెరికాలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకూ కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే ప్రభుత్వం నుంచి వచ్చే పరిశోధనల నిధులకు కోతపడటంతో ఇబ్బంది పడుతున్న ఈ విద్యాసంస్థలు తాజా నిర్ణయం మోయలేని ఆర్థిక భారమైంది. అమెరికాలో సాఫ్ట్‌వేర్, ఆర్థిక సేవల కంపెనీలే కాదు.. మెడికల్ స్కూల్స్, స్టేట్ యూనివర్శిటీలు, ఐవీ లీగ్ స్కూల్స్ ఈ రకం వీసాలపై ఆధారపడుతున్నాయి. ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం ఆ దేశంలో విద్యాసంస్థల్లో మరెవరూ వాడనన్ని హెచ్-1బీ వీసాలను వినియోగిస్తోంది. ఇక్కడ సిబ్బందిలో 500మందికి ఈ రకం వీసాలున్నాయి.

ఈ వర్శిటీ ఏటా 270మందిని సగటున ఈ వీసాపై నియమించుకొంటోందని గణాంకాలు చెబుతున్నాయి. కొత్తగా పెరిగిన ఫీజు ప్రకారం వీసాలకే 27 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కొలంబియా విశ్వవిద్యాలయం, ది యూనివర్శిటీ ఆఫ్ మిషిగన్, హార్వర్డ్, వాషింగ్టన్ విశ్వవిద్యాలయం ఏటా వందల సంఖ్యలో విదేశీ సిబ్బందిని నియమించుకొంటున్నాయి.

ప్రస్తుత విధానమే కొనసాగితే ఒక్కో విద్యాసంస్థపై ఏటా 10-20 మిలియన్ డాలర్ల అదనపు భారం తప్పదు. చాలా విశ్వవిద్యాలయాలు విదేశాలకు చెందిన ప్రతిభావంతులను సిబ్బందిగా, పరిశోధకులుగా, బోధనా సిబ్బందిగా నియమించుకోవాల్సి ఉంటుంది. అలా వచ్చిన వారిలో చాలామంది అమెరికా పౌరసత్వం స్వీకరిస్తున్నారు. 2023 గణాంకాల ప్రకారం 58శాతం మంది పోస్ట్ డాక్టోరల్ సిబ్బంది ఈ వీసాలతో వచ్చినవారే. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పైగా విశ్వవిద్యాలయాల హెచ్-1బీ దరఖాస్తులకు లాటరీ విధానంనుంచి మినహాయింపు ఉంది.

# సూపర్ ఓవర్‌తో ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

- ఆసియా కప్‌లో వరుసగా 6వ గెలుపు
- హర్షిత్, అర్ష్‌దీప్ మెరిశారు
- నిస్సంక సెంచరీ వృథా
- భారీ స్కోరు తర్వాత కూడా మ్యాచ్ టై
- సూపర్ ఓవర్‌లో విజయం సాధించిన భారత్

ఆసియా కప్ 2025లో టీమిండియా అదిరిపోయే ఆటతో మరో సారి తన ఆధిపత్యాన్ని చాటింది. శ్రీలంకపై ఉత్కంఠభరితమైన పోరులో సూపర్ ఓవర్ ద్వారా విజయం సాధించి వరుసగా 6వ గెలుపును ఖాతాలో వేసుకుంది. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌ల అద్భుత బౌలింగ్ టీమ్‌ను గెలుపు దిశగా నడిపించగా, నిస్సంక శతకాన్ని వ్యర్థం చేసింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 202 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(31 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సులతో 61), తిలక్ వర్మ(34 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 49 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగగా.. సంజూ శాంసన్(23 బంతుల్లో ఫోర్, 3 సిక్సులతో 39), అక్షర్ పటేల్ (15 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించారు. శ్రీలంక బౌలర్లలో మహీష తీక్షణ, దుష్మంత్



చమీర, వానిందు హసరంగ, డసన్ షనక, చరిత్ అసలంక చెరో వికెట్ తీసారు.

అనంతరం శ్రీలంక కూడా నిర్ణీత 20 ఓవర్లలో 202 పరుగులు చేసింది. పాతుమ్ నిస్సంక(58 బంతుల్లో7 ఫోర్లు, 6 సిక్సులతో 107 నాటౌట్) సెంచరీతో చెలరేగగా.. కుశాల్ పెరీరా(32 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 58) హాఫ్ సెంచరీతో రాణించాడు. డసన్ షనక(11 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తీ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు.

### హర్షిత్ రాణా సూపర్ బౌలింగ్..

ఆఖరి ఓవర్‌లో శ్రీలంక విజయానికి 12 పరుగులు అవసరం కాగా.. హర్షిత్ రాణా తొలి బంతికే సెంచరీ హీరో పాతుమ్ నిస్సంకను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. తర్వాతి మూడు బంతుల్లో 5 పరుగులు రాగా.. ఐదో బంతిని షనక బౌండరీ తరలించాడు. దాంతో ఆఖరి బంతికి శ్రీలంక విజయానికి మూడు పరుగులు అవసరం కాగా.. రెండు పరుగులు మాత్రమే వచ్చి మ్యాచ్ టై అయ్యింది. దాంతో సూపర్ ఓవర్ ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాతుమ్ నిస్సంక వికెట్‌తో మ్యాచ్ మలుపు తిరిగింది.

సూపర్ ఓవర్‌లో అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్ చేయగా.. తొలి బంతికే కుశాల్ పెరీరా(0) ఔటయ్యాడు. తర్వాతి రెండు బంతులకు వైడ్ సాయంతో రెండు పరుగులే రాగా.. నాలుగో బంతికి డసన్ షనక సింగిల్ తీయబోయి రనౌట్ అయ్యాడు. అయితే అంపైర్ క్యాచ్ ఔట్ ఇవ్వగా.. షనక రివ్యూ తీసుకున్నాడు. కానీ బంతి బ్యాట్‌కు తగలకపోవడంతో నాటౌట్‌గా తేలింది. అంపైర్ నిర్ణయం తర్వాత బంతి డెడ్ అవుతుంది. కాబట్టి రనౌట్ లెక్కలోకి రాదు. దాంతో షనక ఔటవ్వకుండా బచాయించాడు. కానీ మరుసటి బంతికే షనక క్యాచ్ ఔటయ్యాడు. దాంతో భారత్ లక్ష్యం మూడు పరుగులుగా నమోదైంది. అనంతరం భారత్ ఒక్క బంతికే మూడు పరుగులు చేసి గెలుపొందింది.

## ఆసియా కప్ ఫైనల్లో

# తొలిసారి దాయాదుల పోరు



ఆసియా కప్ చరిత్రలో తొలిసారి ఫైనల్లో భారత్, పాకిస్థాన్ తలపడనున్నాయి. ప్రస్తుతం 17వ ఆసియా కప్ జరుగుతోంది. ఈసారి ఎనిమిది జట్లు బరిలోకి దిగగా ఫైనల్‌కు భారత్, పాకిస్థాన్ వచ్చాయి. ఈ రెండు జట్లు ఆసియా కప్ ఫైనల్‌కు చేరటం.. ఒకే ఎడిషన్లో మూడుసార్లు తలపడటం కూడా ఇదే తొలిసారి. ఇప్పటివరకు జరిగిన ఆసియా కప్ టోర్నీల్లో .. 2025 టోర్నీ ప్రత్యేకత ఇదే. 41 ఏళ్ల కిందట 1984లో ఆసియా కప్ తొలిసారి జరిగింది. అప్పుడు మూడు జట్లతో మొదలైన మినీ కప్ ఇప్పుడు 8 టీమ్‌లకు చేరింది. అయితే, ఎక్కువగా టీమిండియా (8) ఛాంపియన్‌గా నిలవగా.. శ్రీలంక (6) తర్వాత స్థానంలో ఉంది. ఇక బంగ్లాదేశ్ ఒక్కసారి కూడా విజేతగా అవతరించలేదు. పాకిస్థాన్ మాత్రం రెండుసార్లు టైటిల్‌ను అందుకొంది. ఆసియా కప్ చరిత్రలో తొలిసారి భారత్ – పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్‌ను చూడబోతున్నాం. భారత్ 10 సార్లు ఫైనల్‌కు చేరుకోగా.. ఎనిమిదిసార్లు విజేతగా నిలిచింది. ఒక్కసారి కూడా పాక్ మనకు టైటిల్ పోరులో ఎదురుకాలేదు. ఇప్పుడు ఆ సమయం వచ్చింది.

### హ్యాట్రిక్ ఖాయమేనా..

ఆసియా కప్‌లో ఇప్పటివరకూ పాకిస్థాన్‌తో ఒకే టోర్నీలో భారత్ మూడు మ్యాచులు ఆడలేదు.. నాలుగు సందర్భాల్లో రెండుసార్లు తలపడ్డాయి. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి సై అంటూ సిద్ధమయ్యాయి. ప్రస్తుత ఆసియా కప్‌లో గత రెండు మ్యాచుల్లోనూ పాక్‌పై భారత్ విజయం సాధించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని క్రీడా బోర్డులకు కేంద్రం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఐసీసీతోపాటు ఏసీసీ నిబంధనలను పాటిస్తూ పాక్‌తో తటస్థ వేదికలపై క్రికెట్ మ్యాచ్‌లు ఆడేందుకు భారత్ సిద్ధపడింది. గ్రూప్ స్టేజ్లో 'కరచాలనం' వివాదం, సూపర్–4లో హారిస్ రవూఫ్, ఫర్హాన్ వెకిలి చేష్టలు ఉద్రిక్తతలను పెంచాయి. దీంతో ఫైనల్లోనూ పాక్‌ను చిత్తు చేసి భారత్ హ్యాట్రిక్ కొట్టాలనేది అభిమానుల ఆకాంక్ష. ఇరు జట్ల ప్రస్తుత బలాబలాలను పరిగణలోకి తీసుకుంటే భారత్ కప్పును ముద్దాడటం ఖాయంగానే కనిపిస్తోంది. ఈ నెల 28న ఆదివారం దుబాయ్ వేదికగా ఫైనల్ జరగనుంది.

## పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్..

# వైదొలగిన పాక్

భారత్‌లో జరుగుతున్న పపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనరాదని పాకిస్థాన్ నిర్ణయం తీసుకుంది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం నుంచి భారత్ ఆతిథ్యంలో జరగనున్న ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలను బహిష్కరించాలని పాకిస్థాన్ నిర్ణయం తీసుకుంది. పాక్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ దేశ జాతీయ పారాలింపిక్ కమిటీ (ఎన్‌పీసీపీ) ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో జరిగే ఈవెంట్‌ను మా జాతీయ పారాలింపిక్ కమిటీ బహిష్కరించింది. ప్రపంచ పారా అథ్లెటిక్స్కు మా బృందాన్ని పంపించకూడదని నిర్ణయించుకున్నాం. ఆటగాళ్లు, కోచింగ్ స్టాఫ్, మేనేజర్ల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయానికి వచ్చాం. ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల కారణంగా జట్టును పంపవద్దని మా ప్రభుత్వం సలహా ఇచ్చింది. దుబాయ్ వేదికగా జరుగుతున్న ఆసియా కప్‌లో రెండు క్రికెట్ జట్ల మధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయో మీకు తెలుసు అని ఎన్‌పీసీపీ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ జమిల్ షమీ ఓ మీడియాకు వెల్లడించారు. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 5 వరకు ఢిల్లీ వేదికగా 2025 ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ జరగనుంది. భారత్ తొలిసారిగా ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు ఆతిథ్యం ఇస్తోంది. ఢిల్లీలోని జహహర్లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా పోటీలు జరగనున్నాయి.

## మూడు వన్డేల సిరీస్..

# భారత యువజట్టు క్లీన్ స్వీప్

**- ఆస్ట్రేలియా యువజట్టుకు సొంత గడ్డపై పరాభవం**

భారత యువజట్టు ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై చిత్తుగా ఓడించింది. ఆస్ట్రేలియా–అండర్ 19 జట్టుతో మూడు వన్‌డేల సిరీస్‌ను భారత్ 3–0తో క్లీన్ స్వీప్ చేసింది. బ్రిస్బేన్ వేదికగా శుక్రవారం జరిగిన మూడో వన్డేలో టీమిండియా 167 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ సిరీస్ తొలి రెండు మ్యాచ్‌ల్లో (22 బంతుల్లో 38, 68 బంతుల్లో 70) సత్తా చాటిన చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ మూడో మ్యాచ్‌లో (20 బంతుల్లో 16) విఫలమయ్యాడు. ఈ సిరీస్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో, రెండో వన్డేలో 51 పరుగుల తేడాతో గెలుపొందింది.

మూడో వన్డేలో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 280 పరుగులు చేసింది. వైభవ్ విఫలమైనా, వేదాంత్ త్రివేది (86), రాహుల్ కుమార్ (62) రాణించారు. విహాన్ మల్హోత్రా (40) పర్వాలేదనిపించాడు. కెప్టెన్ ఆయుశ్ మాత్రే వరుసగా మూడో మ్యాచ్లోనూ విఫలమయ్యాడు.

అనంతరం 281 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్.. భారత బౌలర్లు ఖిలన్ పటేల్ (7.3–0–26–4), ఉధవ్ మోహన్ (5–1–26–3), కనిష్క్ చౌహాన్ (6–1–18–2) ధాటికి 28.3 ఓవర్లలో 113 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. అలెక్స్ టర్నర్ 32, టామ్ హొగన్ 28, విల్ మలాజుక్ 15 పరుగులు చేశారు.

ఇరు జట్ల మధ్య సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు తొలి యూత్ టెస్ట్ జరుగనుంది. అనంతరం అక్టోబర్ 7 నుంచి 10 వరకు రెండో టెస్ట్ జరుగుతుంది. దీంతో ఆస్ట్రేలియాలో యువ భారత జట్టు పర్యటన ముగుస్తుంది.

# రాహుల్ అజేయ సెంచరీ

## భారత్-ఏ ఘన విజయం

**- ఆస్ట్రేలియా-ఏతో రెండో అనధికార టెస్ట్**



తొలి ఇన్నింగ్స్‌లో 226 పరుగులు వెనుకబడినప్పటికీ అద్భుతంగా పుంజుకున్న భారత–ఏ జట్టు.. ఆస్ట్రేలియా– ఏ జట్టుతో రెండో అనధికారిక టెస్టులో ఘన విజయం సాధించింది. ఆస్ట్రేలియా జట్టును ఐదు వికెట్ల తేడాతో చిత్తు చేసింది. కేఎల్ రాహుల్ భారీ శతకంతో అజేయంగా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించగా.. సాయి సుదర్శన్ సెంచరీతో అలరించాడు. ఇక కెప్టెన్ ధ్రువ్ జురెల్ సైతం అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు.

భారత్– 'ఏ' జట్టుతో రెండు అనధికారిక టెస్టులు, మూడు అనధికారిక వన్డే సిరీస్లు ఆడేందుకు ఆస్ట్రేలియా–ఏ టీమ్ భారత్ వచ్చింది. రెండు టెస్ట్‌లూ లక్నోలోని ఏక్‌నా స్టేడియంలోనే జరిగాయి. మొదటి టెస్టు డ్రాగా ముగిసింది. ఈ క్రమంలో మంగళవారం మొదలైన రెండో అనధికారిక టెస్టులో మాత్రం.. ఆఖరి రోజైన శుక్రవారం నాటి నాలుగో రోజు ఆటలో ఫలితం తేలింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్–ఏ.. తొలుత బౌలింగ్ చేసింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా–ఏ.. తొలి ఇన్నింగ్స్ భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ నాథన్ మెక్స్వీనీ (74), జాక్ ఎడ్వర్డ్స్ (88), టాడ్ మర్ఫీ (76) అర్ధ శతకాలతో రాణించగా.. 97.2 ఓవర్లలో 420 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ ఐదు వికెట్లతో చెలరేగగా.. గుర్నూర్ బ్రార్ మూడు, మొహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో భారత్ నిరాశపరిచింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (11)తో పాటు దేవత్ పడిక్కల్ (1), కెప్టెన్ ధ్రువ్ జురెల్ (1), నితీశ్ కుమార్ రెడ్డి (1) పూర్తిగా విఫలమయ్యారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మరో ఓపెనర్ నారాయణ్ జగదీశన్ (38) ఓ మోస్తరుగా రాణించగా.. వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ 75 పరుగులతో సత్తా చాటాడు. ఆయుశ్ బదోని 21 పరుగులు చేశాడు. ఈ క్రమంలో 194 పరుగులు చేసి భారత్ ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియాకు 226 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఆస్ట్రేలియా ఈసారి భారత బౌలర్ల ధాటికి 185 పరుగులకే ఆలవుటయింది. కెప్టెన్ నాథన్ మెక్స్వీనీ (85 నాటౌట్), వికెట్ కీపర్ జోష్ ఫిలిప్ (50) వల్లే ఈ మాత్రం స్కోరు చేయగలిగింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్ మరోసారి ఆకట్టుకున్నారు. వీరిద్దరు చెరో మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్, సిరాజ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

ఇక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఆసీస్ భారత్ ముందు 412 పరుగుల భారీ లక్ష్యం ఉంచింది. ఈ క్రమంలో గురువారం మూడో రోజు ఆట ముగిసే సరికి రెండు వికెట్ల నష్టానికి భారత్ 169 పరుగులు చేసింది. అయితే, 74 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు. ఇక 169/2 ఓవర్నైట్ స్కోరుతో భారత్ శుక్రవారం నాలుగో రోజు ఆట మొదలుపెట్టగా.. రాహుల్ తిరిగి బ్యాట్ పట్టి మైదానంలో దిగాడు. మొత్తంగా 210 బంతులు ఎదుర్కొని 176 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరోవైపు.. వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (100) కూడా శతకం సాధించాడు. అయితే, నైట్ వాచ్‌మ్యాన్ మానవ్ సుతార్ (5) వచ్చీ రాగానే వెళ్లిపోగానే.. దేవదత్ పడిక్కల్ (5) మరోసారి నిరాశపరిచాడు. కెప్టెన్ ధ్రువ్ జురెల్ 66 బంతుల్లో 56 పరుగులతో సత్తా చాటాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి 16 పరుగులతో అజేయంగా నిలిచి రాహుత్‌లో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

చైతన్య రథం
సినిమా
శనివారం 27 సెప్టెంబర్ 2025


# ఓజీ.. రికార్డు కలెక్షన్స్!



సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' విడుదలైంది. ఫ్యాన్స్ ఆశించినట్టే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత వసూలు చేసిందన్న ప్రశ్నకు చిత్ర బృందం తాజాగా సమాధానమిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ.154కోట్లకు పైగా వసూలు చేసిందని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పవర్ఫుల్ పోస్టర్ పంచుకుంటూ 'ఇది పవన్ కల్యాణ్ సినిమా. చరిత్రను ఓజీ చెరిపేసింది' అని క్యాప్షన్ పెట్టింది. ప్రీమియర్స్‌లోనూ అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా 'ఓజీ' నిలిచింది. అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కావడమే ఆలస్యం టికెట్లు అత్యంత వేగంగా అమ్ముడుపోయాయి. తొలిరోజు ఈ స్థాయి కలెక్షన్లు పవన్ కల్యాణ్ కెరీర్లోనే ఓ రికార్డు. ఫస్ట్ డే అత్యధిక వసూలు చేసిన టాప్-10 భారతీయ సినిమాల జాబితాలో 'ఓజీ' చోటు దక్కించుకుంది. ఆయా చిత్ర బృందాలు అధికారికంగా ప్రకటించిన తొలి రోజు కలెక్షన్స్ మేరకు.. టాలీవుడ్ నుంచి ఏడో చిత్రమిది. తాను ఆరాధించే హీరోతో ఓ అభిమాని సినిమా తీస్తే ఎలా ఉంటుందో 'ఓజీ' మరోసారి రుజువు చేసింది.

తనలాంటి ఎంతోమంది ఫ్యాన్స్ కొంతకాలంగా పవన్ సినిమాల్లో ఏం మిస్ అవుతున్నారో దాన్ని భర్తీ చేశారు దర్శకుడు సుజీత్. ఆయన స్టైలిష్ మేకింగ్, పవన్ లుక్స్, మ్యానరిజం, యాక్షన్, తమన్ నేపథ్యం హైలైట్. యూనివర్స్ క్రియేట్ చేసే ఆలోచన ఉందని దర్శకుడు ఇప్పటికే వెల్లడించారు. అందులో ప్రభాస్ నటిస్తారా? అన్న దానిపై ఇప్పుడేం చెప్పలేనన్నారు.

# కాంతార.. చీఫ్ గెస్ట్‌గా ఎన్టీఆర్



టాలీవుడ్ హీరో ఎన్టీఆర్, కన్నడ హీరో రిషబశెట్టి ఒకే వేదికపై అభిమానులను అలరించనున్నారు. స్వీయ దర్శకత్వంలో రిషబ్ నటించిన సినిమా 'కాంతార -చాప్టర్ 1. ఈ మూవీ అక్టోబరు 2న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో ఆదివారం సాయంత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ హాజరవుతారు. సోషల్ మీడియా వేదికగా నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ఈ వివరాలు ప్రకటించింది.

**కొన్ని నియమాలు పాటించా..**

కాంతార క్లైమాక్స్‌కంటే చాప్టర్ 1 క్లైమాక్స్ మరింత శక్తిమంతంగా ఉంటుందంటున్నారు రిషబ్ శెట్టి. "కాంతార-చాప్టర్1'లో కొన్ని సన్నివేశాలు ఎప్పటికీ మర్చిపోలేరు. ముఖ్యంగా ఒక సీన్ జీవితాంతం గుర్తుంటుంది. కచ్చితంగా చిత్ర పరిశ్రమలోని వారికి నన్ను చూసినప్పుడు ఆ సన్నివేశం గుర్తుకువస్తుంది. భాషతో సంబంధం లేకుండా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ పరిశ్రమలోని వారు కూడా దాని గురించి మాట్లాడుకుంటారు. దర్శక నిర్మాతలు, సాంకేతిక నిపుణులు అందరూ దీన్ని ప్రేరణగా తీసుకుంటారు. కాంతార చిత్రం తర్వాత నా జీవితం మారిపోయింది. ప్రేక్షకులనుంచి వచ్చిన ఆదరణను ఎప్పటికీ మర్చిపోలేను. కొత్తగా అనిపించింది. ఈ విజయం నా టీమ్ అందరికీ చెందుతుంది" అని తెలిపారు. "ఈ సినిమాలో దేవుడికి సంబంధించిన సన్నివేశాలు తీసే సమయంలో నియమాలు పాటించాను. మాంసాహారం తీసుకోలేదు. చెప్పులు వేసుకోలేదు. భగవంతుడిని బాగా నమ్ముతాను. అందుకే ఆ సన్నివేశాలు తెరకెక్కించేటప్పుడు నాకు నేను పరిమితులు విధించుకున్నా. నేను ఇతరుల నమ్మకాల గురించి మాట్లాడను. ఎవరి నమ్మకం వారిది" అని రిషబ్ అన్నారు. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో ఇది రానుంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. ఈ చిత్రం అక్టోబరు 2న థియేటర్లలోకి రానుంది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది. "నాన్న ఇక్కడే ఎందుకు మాయమయ్యాడు" అంటూ ఓ కుర్రాడు వేసే ప్రశ్నతో మొదలైన ట్రైలర్.. అందులో కనిపించిన సరికొత్త ప్రపంచం, ఓ అసాధారణ ప్రేమకథ, ఈశ్వరుడి నేపథ్యం, భారీ యుద్ధాలు.. అన్నీ ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి. చివరిలో ఈశ్వర అవతారంలో త్రిశూలంతో రిషబ్ కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తిస్తోంది.

# పూరి కథకు టైటిల్ అప్పుడేనట..





ప్రస్తుతం టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న పలు ఇంట్రెస్టింగ్ కాంబినేషన్‌లలో దర్శకుడు పూరి జగన్నాథ్ అలాగే మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో చేస్తున్న ప్రాజెక్ట్ ఒకటి. షూటింగ్ శరవేగంగా పూర్తి అవుతున్న ఈ సినిమా కోసం చాలామంది ఆసక్తిగా ఉన్నారు. ఇక ఈ సినిమాకి టైటిల్ ఏంటి? నేపథ్యం ఏంటి? అనేవి ఇంకా గోప్యంగానే ఉన్నాయి.

అయితే ఫైనల్‌గా ఒక క్లారిటీ ఇచ్చేందుకు మేకర్స్ సిద్ధమయ్యారు. ఈ సినిమా తాలూకా టైటిల్ టీజర్ ఇంకా ఫస్ట్ లుక్‌లని సెప్టెంబర్ 28న లాంచ్ చేస్తున్నట్టుగా మేకర్స్ ఇపుడు అనౌన్స్ చేసి సాలిడ్ అప్డేట్ అందించారు. ఇక దీనితో అంతా ఆ డేట్ కోసం ఎదురు చూస్తున్నారు. మరి ఈ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా టబు కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే ఈ ఛార్మి, పూరిలు నిర్మాణం వహిస్తున్నారు.

# అనగనగా ఒక రాజు.. వెరైటీ ప్రోమో



నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీమ్ షేర్ చేసింది. నటీనటులిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్టుగా రిలీజ్ డేట్ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీమ్ షేర్ చేసింది.

# సుజీత్ నెక్ట్స్ ప్రాజెక్టు నానితో..

'ఓజీ' చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో చివరి నిమిషం వరకు బిజీగా ఉన్నందున, దర్శకుడు సుజీత్ ప్రమోషన్లలో పాల్గొనలేకపోయారు. ఇప్పుడు మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఆసక్తికర విషయాలు బయటపెడుతున్నారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "సాహో తర్వాత రామ్‌చరణ్‌తో సినిమా చేయాలని ప్లాన్ చేశాను. యూకే నేపథ్యంలో కథ సిద్ధం చేశాం. అయితే కోవిడ్ సమయంలో విదేశాల్లో షూటింగ్ సాధ్యం కాదన్న వాదనలవల్ల ప్రాజెక్టు ఆగిపోయింది" అని తెలిపారు.





ఓజీ తర్వాత సుజీత్, నేచురల్ స్టార్ నానితో సినిమా చేయబోతున్నారు. ప్రస్తుతం నాని నటిస్తున్న 'ది ప్యారడైస్' పూర్తయిన వెంటనే ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కానుంది.

# మొదలైన అవతార్ మేనియా..

ప్రస్తుతం ప్రపంచ సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ చిత్రమే "అవతార్ 3". ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న చిత్రాన్ని దర్శకుడు జేమ్స్ కేమెరూన్ తెరకెక్కించగా ఊహించని హైప్ దీనిపై నెలకొంది. ఇదివరకే వచ్చిన మొదటి ట్రైలర్‌తోనే కేమెరూన్ మరోసారి ఇది ఖచ్చితంగా బిగ్ స్క్రీన్స్‌పై మాత్రమే చూడాల్సిన సినిమానే అని ప్రూవ్ చేశారు. మరి అప్పుడే భారీ హైప్ సెట్ అయితే లేటెస్ట్‌గా వదిలిన ట్రైలర్‌తో ఇవి ఇంకా ఎక్కువయ్యాయని చెప్పాలి. భారీ విజువల్స్ అండ్ సాలిడ్ ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో కనిపిస్తున్న ఈ ట్రైలర్ చూసి పాన్ ఇండియా ఆడియెన్స్ ఎగ్జైట్ అవుతున్నారు. డిసెంబర్ 19న చిత్రం భారత్ సహా భారీ లెవెల్లో వరల్డ్ వైడ్‌గా విడుదల కాబోతుంది.



# వైవీఎస్‌కు మాతృవియోగం

దర్శకుడు వైవీఎస్ చౌదరి ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి రత్నకుమారి(88) కన్నుమూశారు. గురువారం సాయంత్రం తన తల్లి కన్నుమూసినట్లు వైవీఎస్ చౌదరి తెలిపారు. అమ్మతో తనకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ నోట్ విడుదల చేశారు. "లారీ డ్రైవర్ అయిన మా నాన్న యలమంచిలి నారాయణరావు నెలవారీ సంపాదనతో అమ్మ మా ముగ్గురినీ పెంచి పెద్ద చేసింది. మాకు పౌష్టికాహారం, దుస్తులు, ఇంటి అద్దె, విద్య, వైద్యంతోపాటు.. సినిమాలు చూపించడం నుంచి దేవాలయాల దర్శనాలు, సీజనల్ పిండి వంటలు, నిలవ పచ్చళ్ళు, పండుగలకు ప్రత్యేక వంటకాలు, సెలబ్రేషన్స్ వరకూ మొత్తం తన నోటిమీది లెక్కలతో బడ్జెట్‌ని కేటాయించేది. అలాంటి ఆర్థికరంగ నిపుణురాలు మా అమ్మ" అని పేర్కొన్నారు. "వీటన్నింటికీ మించి నిత్యం తెల్లవారుజామునే నిద్ర లేస్తూ పనిమనిషి ప్రమేయంలేని జీవితాన్ని తన బిడ్డలకు అందించాలి అనే తపనతో.. అన్నీ తానై మమ్మల్ని పెంచటానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శమూర్తి మా అమ్మ. అలా మా అమ్మకు తెలిసిన లెక్కలు, ఆవిడ మమ్మల్ని పెంచిన విధానం ఏ చదువూ, ఏ విద్యా నేర్పించలేనిది. అంతేగాకుండా తన విధానాలతో మాలోను ఆ స్ఫూర్తినినింపిన మహనీయురాలు" అంటూ తల్లిని గుర్తుచేసుకున్నారు.

